RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 159 | శనివారం, 28 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

# ఏఐతో చెక్

## ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌లో అవకతవకలను నివారించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ



- ఇంటెలిజెన్స్ టెక్నాలజీని గృహనిర్మాణ కార్పొరేషన్ వినియోగించనున్నది.
- దరఖాస్తుదారులు ఇంటి నిర్మాణం కోసం ఇచ్చిన వివరాల ఆధారంగా ఏఐ టెక్నాలజీ ఎప్పటికప్పుడు మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసే అంశాలను పోల్చి చూడాలని భావిస్తున్నది.
- ఇంటి నిర్మాణానికి అనుగుణంగా విడతల వారీగా నిధులను విడుదల చేయనున్నందున ప్రజా ధనం దుర్వినియోగం కాకూడదన్న ఉద్దేశంతో ఈ విధానాన్ని అనుసరించనున్నది.

**హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌లో అవకతవకలను నివారించేం దుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని గృహనిర్మాణ కార్పొరేషన్ వినియోగించనున్నది. లబ్ధిదారుల ఎంపిక మొదలు చివరి దశలో పూర్తయ్యే నిర్మాణాన్ని పరిశీలించి నిధులను విడుదల చేసేంత వరకు ఈ టెక్నాలజీని వాడుకోనున్నది. దరఖాస్తుదారులు ఇంటి నిర్మాణం కోసం ఇచ్చిన వివరాల ఆధారంగా ఏఐ టెక్నాలజీ ఎప్పటికప్పుడు మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసే అంశాలను పోల్చి చూడాలని భావిస్తున్నది. రూపొందించిన మోడల్‌కు అనుగుణంగా ఉన్నదో లేదో చూసి బిల్డర్ల(థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లు)కు నిధులను గృహనిర్మాణ కార్పొరేషన్ విడుదల చేయనున్నది. క్షేత్రస్థాయిలో సర్వేయర్ల మొదలు ప్రభుత్వ సిబ్బంది వరకు ఇచ్చే ఇన్‌పుట్స్, మొబైల్ యాప్‌లో ఇండ్ల నిర్మాణ పురోగతి తదితరాలను ఛాయాచిత్రాల ఆధారంగా జియో కోఆర్డినేటర్ల వివరాలను బేరీజు వేసుకుని లోపాల్లేకుండా వ్యవహరించే ఉద్దేశంతో కొత్త సాఫ్ట్ వేర్‌కు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని జోడించనున్నది. ఇంటి నిర్మాణానికి అనుగుణంగా విడతల వారీగా నిధులను విడుదల చేయనున్నందున ప్రజా ధనం దుర్వినియోగం కాకూడదన్న ఉద్దేశంతో ఈ విధానాన్ని అనుసరించనున్నది. దరఖాస్తుల్లోని వివరాల ఆధారంగా సర్వేయర్లు పాతి ఇంటిని లేదా స్థలాన్ని పరిశీలించి జియో కోఆర్డినేట్స్ మొదలు అన్ని వివరాలను సేకరించనున్నారు. వీటిని మొబైల్ యాప్‌లో పొందుపరుస్తారు. ఇది ఏఐ టెక్నాలజీతో పనిచేసే సాఫ్ట్‌వేర్‌కు అనుసంధానమై ఉంటున్నందున ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతాయి. లబ్ధిదారులు - మిగతా3లో



## తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు

- కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదన్న మంత్రి
- చంద్రబాబుతో మాట్లాడగా సానుకూలంగా స్పందించారని వెల్లడి
- తెలంగాణ నుంచి టీటీడీకి అధిక ఆదాయం వస్తోందన్న తెలంగాణ మంత్రి

**అమరావతి**

తెలంగాణ మంత్రి కొండ సురేఖ తిరుమల దర్శనంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నుంచి నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని విమర్శించారు. శ్రీశైలం భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామిని ఆమె శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో తెలంగాణ భక్తులకు జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆరోపించారు. తెలంగాణ భక్తుల గురించి ఆంధ్రప్రదేశ్ - మిగతా3లో

# రేవంత్ ఒంటెద్దు పోకడలా?

- తాను నిర్ణయాలను ఒక్కరే తీసుకోవడం లేదు
- ముఖ్యమైన నిర్ణయాలన్నీ మంత్రి వర్గ సహచరులతో చర్చించిన తర్వాతనే నిర్ణయాన్ని వెలువరిస్తున్నారు.
- పీసీసీ చీఫ్ నుంచి కీలకమైన మంత్రుల వరకూ ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారంటే అందరినీ కలుపుకుని వెళ్లడమే ఇందుకు ప్రధాన కారణం.



**హైదరాబాద్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను నిర్ణయాలను ఒక్కరే తీసుకోవడం లేదు. ముఖ్యమైన నిర్ణయాలన్నీ మంత్రి వర్గ సహచరులతో చర్చించిన తర్వాతనే నిర్ణయాన్ని వెలువరిస్తున్నారు. అయితే ఈ నిర్ణయాలు పార్టీకి బలోపేతానికి ఉపయోగపడతాయా? లేదా? అన్నది పక్కన పెడితే ఏకపక్షంగా మాత్రం నిర్ణయం తీసుకోవడం లేదు. ప్రధానంగా ముఖ్యమైన అంశాల విషయంలో రేవంత్ అందరి అభిప్రాయాలను తీసుకునే ముందుకు వెళుతున్నారని నేతలే చెబుతున్నారు. అందుకే నేతల నుంచి ఆయన నిర్ణయాలకు మద్దతు ఎక్కువగా కనిపిస్తుంది. పీసీసీ చీఫ్ నుంచి కీలకమైన మంత్రుల వరకూ ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారంటే అందరినీ కలుపుకుని వెళ్లడమే ఇందుకు ప్రధాన కారణం.. ప్రధానంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఈ ఫార్ములా కారు రేస్ విషయంలో కేసు నమోదు చేయడం కూడా మంత్రి వర్గ సమావేశంలోనే చర్చించి వారిని ఒప్పించగలిగారు. అయితే కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే సానుభూతి వస్తుందని ఒకరిద్దరు - మిగతా3లో




## ఆర్థిక వ్యవస్థను ఒక మలుపు తిప్పిన మన్మోహన్ సింగ్

- బంగారాన్ని తాకట్టు పెట్టి.. దేశ దిశను మార్చేసిన మన్మోహన్ సింగ్
- దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా రికార్డులోకి ఎక్కారు
- ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు.

## ఈ నెల 29 వరకు శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత

- ముగిసిన మండల దీక్షల సీజన్
- నిన్న మండల పూజ అనంతరం ఆలయం మూసివేత
- ఈ నెల 30న తిరిగి తెరుస్తామన్న ఆలయ వర్గాలు
- జనవరి 14న మకర విళక్కు




## మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించేందుకు సీడబ్ల్యూసీ సమావేశం



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్మన్ సోనియాగాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ తోపాటు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. మన్మోహన్ సింగ్ మృతికి సీడబ్ల్యూసీ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సీడబ్ల్యూసీ నేతలు మన్మోహన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

## వర్చువల్ విధానంలో నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్

- అసలు అల్లు అర్జున్ ఈ రోజు స్వయంగా కోర్టు ముందు హాజరవుతారు
- శాంతి భద్రతల నేపథ్యంలో వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు
- వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన న్యాయస్థానం వర్చువల్ విధానంలో హాజరయ్యేందుకు అనుమతి



**హైదరాబాద్**

సంధ్య థియేటర్ ఘటనలో పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ శుక్రవారం నాంపల్లి కోర్టుకు వర్చువల్‌లో విధానంలో హాజరవుతారు. అసలు అల్లు అర్జున్ ఈ రోజు స్వయంగా కోర్టు ముందు హాజరవుతారని అనుకున్నారు. అయితే శాంతి భద్రతల నేపథ్యంలో వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు. వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన న్యాయస్థానం వర్చువల్ విధానంలో హాజరయ్యేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. కాగా అల్లు అర్జున్‌కు న్యాయస్థానం విధించిన - మిగతా3లో

# విద్యుత్ ఛార్జీల పాపం ముమ్మాటికీ జగన్ దే

మండిపడ్డారు. ఆనాడు నువ్వు చేసిన ఒప్పందం ఫలితమే నేడు కరెంటు ఛార్జీలు పెరిగాయన్నారు. ఎన్నికల తరవాత విద్యుత్ ఛార్జీల పెంచాలని ఈఆర్సీకి చెప్పింది నువ్వే కదా..అని జగన్ ను మంత్రి నిలదీశారు. జగన్ పాప ఫలితమే ప్రజలపై రూ.17 వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీల పెంపు భారం పడిందన్నారు. కళ్లుమూసి పిల్లి పాలు తాగినట్లు... ఇపుడు కరెంట్ ఛార్జీలు పెంచారంటూ జగన్ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జగన్ అవినీతి, అసమర్థత వల్ల రాష్ట్ర ప్రజలపై, డిస్కమ్ లపై రూ.1,29,503 కోట్లు భారం పడిందన్నారు. 5 ఏళ్ల జగన్ దరిద్రపు పాలనలో 9 పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచారని మంత్రి మండిపడ్డారు.

**5 ఏళ్లలో మేం ఎప్పుడూ ఛార్జీలు పెంచలేదు....**

ఆరుగాలం శ్రమించే రైతుల నుంచి విద్యుత్ బిల్లుల పేరుతో జగన్ దోపిడికి సిద్ధమయ్యారని మంత్రి సవిత మండిపడ్డారు. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించారని, దీనిపై అప్పట్లో తాము ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమానికి అడ్డుకట్టవేశారన్నారు. 2014-19లో ఏపీని విద్యుత్ మిగులు రాష్ట్రంగా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని తెలిపారు. ఆ 5 ఏళ్లు ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీ పెంచలేదని, తమ నాయకుడి సమర్థ నాయకత్వానికి నిదర్శనమని మంత్రి తెలిపారు.

**నిజంగా జగన్ తుగ్లకే...**

జగన్ చేసిన పాపాలు శాపాలై రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. తప్పులన్నీ చేసేసి ఏమి ఎరుగనట్లు ధర్నాలకు దిగుతున్నాడని మండిపడ్డారు. ఇటీవల రైతుల పేరుతో నిరసన తెలిపాడని, ఇపుడు విద్యుత్ ఛార్జీల పేరుతో మరో జగన్నాటకానికి తెరతీశాడని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో ఇంకెన్నా డ్రామాలు ఆడతాడో చూడాలన్నారు. జగన్ ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా.... ప్రజలను ఆయన్ని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ తుగ్లక్ డ్రామాలను ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేశాచేశారు.

**ఆ 11 మందికి కనిపించడం లేదు...**

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చుతోందని మంత్రి సవిత తెలిపారు. బాధ్యతలు చేపట్టగానే సీఎం చంద్రబాబునాయుడు 5 ఫైళ్లపై తొలి సంతకాలు చేశారని మంత్రి సవితమ్మ గుర్తు చేశారు వైసిపి గ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా వైసీపీ నాయకుల్లో మార్పు రాలేదని మంత్రి సవితమ్మ ధ్వజమెత్తారు

# కాగితాల్లోనే తగ్గిన మద్యం ధరలు

**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్ మద్యం విక్రయాల్లో ఎక్సైజ్ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో ప్రభుత్వానికి విమర్శలు తప్పడం లేదు. మద్యం ధరల్ని తగ్గించాలని, ప్రజలపై భారం తగ్గించాలని ముఖ్యమంత్రి స్థాయిలో భావిస్తున్నా అధికారుల నిర్వాకంతో విమర్శలు తప్పడం లేదు. దీంతో ధరల తగ్గింపు కాగితాలకు పరిమితమవుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో మధ్య శ్రేణి మద్యం బ్రాండ్ల ధరలు తగ్గిస్తున్నట్టు వారం రోజుల క్రితం లీకులు వచ్చినా దుకాణాలకు మాత్రం స్టాకు చేరలేదు. ఏపీలో గత అక్టోబర్ 16 నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ధరల్ని తగ్గిస్తామని ప్రకటించినా ఆచరణలో మాత్రం అమలు కాలేదు. ప్రభుత్వ మద్యం దుకాణాల స్థానంలో ప్రైవేట్ మద్యం దుకాణాలు మాత్రమే ఏర్పాటయ్యాయి. లిక్కర్ వ్యాపారం మొత్తం రాజకీయ నేతల కనుసన్నల్లోనే సాగుతుందనే విమర్శలు వచ్చాయి.ఏపీలో మద్యం ధరలపై పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో ముఖ్యమంత్రి ఎక్సైజ్ సమీక్షల్లో చర్యలు చేపట్టాలని పొరుగు రాష్ట్రాలకు తగ్గట్టుగా ధరలు తగ్గించాలని సూచించారు. ఈ నేపథ్యంలో గత నెలలో మూడు బ్రాండ్ల ధరలు తగ్గించారు. తాజాగా క్వార్టర్ రూ.200కు పైబడిన మద్యం బ్రాండ్ల ధరలు తగ్గించాలని నిర్ణయించారు. వీటిలో బ్రాందీ, విస్కీ, రమ్, వొడ్కా వంటి మద్యం రకాలున్నాయి. అయితే కొత్త ధరల గురించి దుకాణాలకు ఇంత వరకు సమాచారం లేదని తెలుస్తోంది. ధరలు తగ్గిన బ్రాండ్లలో మాన్షన్ హౌస్ ఒకటి. ఏపీలో ప్రముఖ సినీనటుడి అభిమాన బ్రాండుగా దీనికి గుర్తింపు ఉంది. 2019లో టీడీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయానికి మాన్షన్ హౌస్ క్వార్టర్ రూ.110 ఉన్న మద్యాన్ని వైసీపీ హయంలో ఓ దశలో రూ.300కు విక్రయించారు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ధరలు తగ్గించి చివరకు రూ.220కు ఫిక్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గించారు. 2019 జూన్ నాటికి మాన్షన్ హౌస్ 760 ఎంఎల్ బాటిల్ రూ.430 ఉండేది. వన్ లీటర్ బాటిల్ రూ.490కు విక్రయించేవారు.రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ ధర రూ.230 నుంచి రూ.210కి తగ్గింది. ఇదే బ్రాండ్ ఫుల్ బాటిల్ ధర రూ.920 నుంచి రూ.840కి తగ్గించారు. యాంటిక్విటీ బ్లూ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ.1600 నుంచి రూ.1400కు తగ్గింది. ప్రస్తుతం రెండు బ్రాండ్ల ధరలు మాత్రమే తగ్గడం, అవి కూడా పాపులర్ లిక్కర్ బ్రాండ్లు కావడంతో జనంలో అసహనం తప్పడం లేదుక్వార్టర్ రూ.200కు పైబడిన మద్యం బ్రాండ్లలో క్వార్టర్ ఎక్స్ఓ బ్రాందీ రూ. 290, మాన్షన్ హౌస్ రూ.220, కొరియర్



నెపోలియన్ గ్రీన్ రూ.300, కొరియర్ నెపోలియన్ ఫ్రెంచ్ బ్రాందీ రూ.230, 8పిఎం విస్కీ రూ.210, స్టెర్లింగ్ రిజర్వ్ బి7 విస్కీ రూ.230, కైరాన్ రేరెస్ట్ రూ.300, రాయల్ గ్రీన్ రూ.220, అరిస్టోక్రాట్ ప్రీమియం రూ.230, మాన్షన్ హౌస్ ఆరెంజ్ రూ.240, బ్రిటిష్ ఎంపైర్ రూ.230, జునో పింక్ వొడ్కా రూ.270, ఆల్ సీజన్ డబుల్ బారెల్ విస్కీ రూ.210గా ఉంది.ఓల్డ్ హ్యాబిట్ విస్కీ క్వార్టర్ రూ. 210, నికోల్స్ గోల్డ్, ప్రీమియం ఫెంచ్ బ్రాందీ రూ.210, రాయల్ ఎన్వీ ఎక్స్‌క్లూజివ్ ప్రీమియం విస్కీ రూ.430, స్టెర్లింగ్ రిజర్వ్ బి10 ఒరిజినల్ విస్కీ రూ.320, న్యూ కింగ్ లూయిజ్ ఫ్రెంచ్ బ్రాందీ రూ.240, సీగ్రామ్ రాయల్ స్టాగ్ క్లాసిక్ విస్కీ రూ.230, సీగ్రామ్ బ్లెండర్స్ ప్రైడ్ ప్రీమియం విస్కీ రూ.360, విఎస్ఓపీ డీలక్స్ బ్రాండెట్ విస్కీ రూ.210, ఓల్డ్ మంక్ రమ్ రూ.230, బ్యాగ్ పైపర్ గోల్డ్ విస్కీ రూ.230గా ఉంది.మెలిసా ప్రీమియం విస్కీ క్వార్టర్ రూ.220, ఫ్లోరెన్స్ రేరెస్ట్ రూ.210, జోర్జిస్ ప్రీమియం రూ.250, వైల్ అండ్ బ్లూ విస్కీ రూ.210, హాక్సన్ నోబుల్ రిజర్వ్ రూ.210, గ్రాంటన్ ఎక్స్ఓ రూ.200, స్టెర్లింగ్ బి7 ప్రైమ్ విస్కీ రూ.230 ఉన్నాయి.వీటిలో మాన్షన్ హౌస్ బ్రాందీ, రాయల్ ఛాలెంజ్ విస్కీ ధరలు మాత్రమే క్వార్టర్‌పై రూ.30 వరకు తగ్గాయి. మిగిలిన బ్రాండ్ల ధరలు పాతవే కొనసాగుతున్నాయిక్వార్టర్ బాటిల్ రూ.200 దాటిన మద్యం బ్రాండ్ల ధరలు తగ్గుతాయని మద్యం విక్రేతలు చెబుతున్నారు. మద్యం డిస్టిలరీల నుంచి ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్‌కు చేరిన మద్యం నిల్వలు సంక్రాంతి పండుగ అమ్మకాలతో పాటు జనవరి నెలాఖరు వరకు సరిపోతాయని చెబుతున్నారు. దీంతో మద్యం తగ్గింపు ధరలు ఇప్పట్లో అమల్లోకి రాకపోవచ్చని చెబుతున్నారు.దాదాపు పది బ్రాండ్ల మద్యం ధరలు తగ్గుతాయని గత వారం రోజులుగా ప్రచారం జరుగుతున్నా దానిపై ఎక్సైజ్ శాఖ ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మద్యం ధరలు తగ్గిస్తే లాభాలు తగ్గుతాయనే ఉద్దేశంతోనే ఆలస్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో మద్యం ధరల్ని సవరించినపుడు తక్షణం అమల్లోకి వచ్చేలా ఉత్తర్వులు జారీచేసేవారు. ఇప్పుడు ధరలు తగ్గుతున్నట్టు లీకులు ఇస్తున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆర్నెల్లు దాటింది. మద్యం ధరల తగ్గింపు మాటటుంచితే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటుతో ప్రభుత్వ ఆదాయం కూడా కోల్పోయిందనే విమర్శలు ఉన్నాయి. మద్యం ధరలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. త్వరలో ఈ కమిటీ అన్ని బ్రాండ్ల కంపెనీలతో చర్చించి ధరల సవరణపై సిఫారసు చేయనుంది. అందుకు అనుగుణంగా కొత్త ధరలు అమల్లోకి వస్తాయి. కమిటీ నిర్ణయించక ముందే కొన్ని బ్రాండ్లు రేట్లు తగ్గించుకుంటున్నాయి. మరో రెండు ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు రెండు మూడు రోజుల్లో ధరలు తగ్గించనున్నాయి.హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో మద్యం ధరల సవరణ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ అన్ని కంపెనీలతో ధరల సవరణపై చర్చలు జరపనుంది. బాటిల్ తయారీకి ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించనుంది. ఏపీ, తెలంగాణలో విక్రయించే బ్రాండ్ల ధరల్లో భారీ వ్యత్యాసాలుంటే వాటిని ప్రశ్నించే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా ధరలు తగ్గిస్తున్నాయని చెబుతున్నారు.

# ఈడీ బోర్డు ఎవరికి

**ఏలూరు :** ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ జోరు ఓ వైపు, ఆశావహుల్లో బేజారు మరోవైపు కంటిన్యూ అవుతోంది. ఇప్పటికే పదవులు దక్కినోళ్లు ఫుల్ జోష్‌లో ఉండగా..ఖాళీగా ఉన్న పోస్టులపై కన్నేసిన నేతలు జోరుగా లాబీయింగ్ చేస్తున్నారట. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ పోస్ట్ కోసం పావులు కదుపుతున్న నేతల లిస్ట్ చాలా పెద్దగానే ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఏలూరు జిల్లాకు అన్యాయం జరిగిందని భావిస్తున్నారట కూటమి నేతలు. కనీసం స్థానికంగా ఉన్న ఈడా ఛైర్మన్ పదవినైనా త్వరగా భర్తీ చేయాలని కోరుతున్నారట.జిల్లాలో ఓ ఉన్నత స్థాయి ప్రోటోకాల్ పదవి ఇదే కావడంతో, ఛైర్మన్ కుర్చీలో కూర్చునేందుకు నేతలు భారీగానే క్యూ కడుతున్నారట. అయితే రెండోసారి ఈడా చైర్మన్ పదవి కోసం ఎమ్మార్డీ ఈశ్వరీ బలరాం జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులుకు ఈసారైనా న్యాయం చేయాలంటూ విజ్ఞప్తులు చేస్తున్నారట.ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈడా పరిధి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు అత్యధిక విస్తీర్ణంలో ఉంటుంది. అభివృద్ధికి అనుకూలమైన ప్రాంతాలు కూడా ఎక్కువే. దీంతో ఈడా ఛైర్మన్ పదవి దక్కితే పంట పండినట్లేనని.. దీనికి తోడు ప్రోటోకాల్ కూడా ఉంటుందనే ఆశతో ఉన్నారట నేతలు. ప్రధానంగా మాజీ ఈడా ఛైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరీ బలరాంతో పాటు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు పేర్లు తెరమీదకు రావడంతో ఈడా కుర్చీపై పోరు రసవత్తరంగా మారిందనే ప్రచారం జరుగుతోంది. జనసేన నేత రెడ్డి అప్పలనాయుడుకు ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ పదవి ఇవ్వడంతో జనసేన నుంచి ఆ పదవి రేసులో పెద్ద స్థాయి నేతలు ఎవరూ లేరంటున్నారు. దాంతో తమకే ఈ పదవి ఇవ్వాలంటూ తెలుగు తమ్ముళ్లు అధిష్టానానికి సిఫార్సులు చేయించుకుంటున్నారట.రేసులో ఉన్న మాజీ ఈడా ఛైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరీ సుదీర్ఘకాలంగా ఏలూరు మాజీ ఎమ్మెల్యే ఆళ్లనానికి సన్నిహితంగా ఉంటూ వచ్చారు. వైసీపీ హయాంలో ఈడా ఛైర్మన్‌గా పనిచేశారు. అయితే రెండోసారి ఈశ్వరీనే ఆ పదవిలో కొనసాగించేందుకు వైసీపీ అధిష్టానం అంగీకరించలేదు. దాంతో వైసీపీని వీడి ఎన్నికల ముందు టీడీపీలో చేరింది ఎమ్మార్డీ కుటుంబం.ఏలూరు ఎమ్మెల్యేగా బడేటి చంటి గెలుపునకు సహకరించడంతో, టీడీపీ అధిష్టానం కచ్చితంగా తగిన గుర్తింపు ఇస్తుందని ఎమ్మార్డీ కుటుంబం ఆశతో ఎదురు చూస్తోందట. ఇందులో భాగంగానే వైసీపీలో రెండోసారి ఆశించిన ఈడా ఛైర్మన్ పదవిని టీడీపీలో దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఈడా ఛైర్మన్ రేసులో మరో ప్రధాన నేత, ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు పేరు తెర మీదకు వచ్చింది. ఆయన ఈడా పోస్ట్ ఆశిస్తే, గన్నీని కాదని మరొకరికి దక్కదనే చర్చ గట్టిగా వినిపిస్తుంది. టీడీపీలో సుదీర్ఘ కాలంగా ఉండటం..2019 ఎన్నికల్లో ఓడినా పార్టీలోనే కొనసాగుతూ, 2024లో జనసేనకు సీటును కూడా త్యాగం చేశారు గన్ని. ఈ అంశాలు ఆయనకు ఈడా ఛైర్మన్ పదవి ఇచ్చేందుకు సానుకూలంగా కనిపిస్తున్నాయట.జిల్లాలో ప్రోటోకాల్ పదవితో పాటు ఆర్థిక లబ్ధి కలిగించే పోస్ట్ కావడంతో ఆయన కూడా ప్రయత్నలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గన్ని అభిమానులు మాత్రం, ఈడా ఛైర్మన్ పదవి కోసం తమ నేత ఎదురు చూడటం లేదని.. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తుందని చెబుతున్నారు.నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోస్టులు అన్నీ భర్తీ చేస్తున్న టీడీపీ అధిష్టానం ఏలూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ పోస్టును మాత్రం పెండింగ్‌లో పెడుతూ వస్తోంది. నిజంగా గన్ని వీరాంజనేయులు ఈడా ఛైర్మన్ పదవి ఆశిస్తే, సీఎం చంద్రబాబు ఆయన్ను కాదని మరొకరికి ఇస్తారా.. లేక రెండోసారి ఎమ్మార్డీ ఈశ్వరికే ఈడా బాధ్యతలు దక్కుబోతున్నాయా..

## వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఉవ్వెత్తున ఉద్యమం

అవ్వడమే కాకుండా ప్రజలపై అనేక రకాల పన్నులభారం మోపరని, అలాగే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ధ్వజమెత్తారు. గృహ వినియోగదారులపై రూ. 15,485.36 కోట్ల చార్జీల బాదుడు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు కొనసాగించాలన్నారు. అవసరమైతే చార్జీలు తగ్గిస్తామని బూటకపు మాటలు చెప్పిన బాబు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. ఆరు నెలలు తిరగకుండానే జనం జేబులకు చిల్లులు పడేలా కరెంటు చాట్ చేయల వాత పెట్టాడని దుయ్యబట్టారు. నవంబర్లో రూ.6072.86 కోట్లు, డిసెంబర్లో రూ.9412.50 కోట్లు కలిసి మొత్తంగా రూ.15,485.36 కోట్లు ప్రజలపై భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను ముంచడానికి కొత్త కొత్త పద్ధతులు చంద్రబాబు కనిపెడుతున్నారని ఆరోపించారు.

జిల్లాల వారీగా ఆందోళనలు ఇలా..

అనంతపురం జిల్లాలో : అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు నిరసన ప్రదర్శనలు చేపట్టి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలోని మాజీ ఎమ్మెల్యే అనంత వెంటకరామిరెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి ఆలయం నుంచి పవర్ ఆఫీస్ దాకా భారీ ర్యాలీ చేపట్టారు. శింగనమల నియోజకవర్గంలో ఆలూరు సాంబశివారెడి, ఉరవకొండ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

తూర్పు గోదావరి జిల్లాలో : కాకినాడ విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట పార్టీ నేతల ఆందోళన చేశారు. కాకినాడ సిటీ వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుండి డీఈ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తునిలో మాజీ మంత్రి దాడిశెట్టి రాజా, పిఠాపురంలో వంగా గీతా, పెద్దాపురంలో దవులూరి దొరబాబు, జగ్గంపేటలో తోట నరసింహం పాల్గొన్నారు.

విశాఖపట్నం జిల్లాలో : విశాఖపట్నంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.

దర్శిలో ఫ్లెక్సీల కలకలం..

వైఎస్సార్‌సీపీ విద్యుత్ పోరుబాట నేపథ్యంలో రెచ్చగొట్టేలా టీడీపీ శ్రేణుల ఫ్లెక్సీలు..

టీడీపీ వివాదాస్పద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై పోలీసులకు, మున్సిపల్ కమిషనర్‌కు వైయస్ఆర్‌సీపీ శ్రేణులు ఫిర్యాదు. టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించిన మునిసిపల్ అధికారులు. విద్యుత్ పోరుబాటకు ఆటంకాలు సష్టిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై వైయస్ఆర్‌సీపీ శ్రేణులు ఆగ్రహం.

## లోకేష్ చేతికి సైకిల్ హ్యాండిల్?

పరుగుపెట్టలేదు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో ఓటమి పాలయినా అదే నియోజకవర్గంలో 2024లో గెలిచిమరీ సత్తా చాటారు. ఈవిజయం లోకేష్ కు సులువుగా లభించలేదు. టీడీపీకి కూడా చాలా రోజుల తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో విజయాన్ని అందించగలిగారు. తన తండ్రి చంద్రబాబు తరహాలోనే గుంటూరు జిల్లాలోని మంగళగిరి నియోజకవర్గాన్ని లోకేష్ అడ్డాగా మలచుకోగలిగారు. ఓడిపోయిన తర్వాత ఐదేళ్లు లోకేష్ చేసిన కృషితో పాటు సేవలు కూడా ప్రజలను ఆయన వద్దకు చేర్చగలిగాయంటారు. అలాంటి లోకేష్ మొన్నటి ఎన్నికలలో గెలిచిన తర్వాత నేరుగా పాలనలో వేలు పెట్టకపోయినా.. పార్టీ వ్యవహారాలన్నీ తానే అయి చూసుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు రికార్డు స్థాయిలో నమోదు కావడానికి కారణం లోకేష్ అని చెప్పాలి. చంద్రబాబు కంట్లో పడే కంటే ఇప్పుడు లోకేష్ దృష్టిలో పడటం మంచిదన్న అభిప్రాయం ఎక్కువ మంది పసుపు పార్టీ నేతల్లో వ్యక్తమవుతుంది. లోకేష్ తన తండ్రి లాగా పాలనపై పెద్దగా ఫోకస్ పెట్టకుండా పార్టీని బలోపేతం చేయడంపైనే దృష్టి పెట్టారు. ప్రజాదర్బార్ పేరుతో ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించగలవన్నీ పరిష్కరిస్తుండటంతో ఆయనకు జనంలో కూడా క్రేజ్ పెరుగుతుంది. అదే సమయంలో సీనియర్ నేతలను పక్కన పెట్టి యువనాయకత్వానికి పగ్గాలు అప్పగించడం వెనక కూడా లోకేష్ ప్రమేయం ఉనట్లు చెబుతారు.. రానున్న కాలమంతా ఇక యువతరానిదేనన్న సంకేతాలను బలంగా పంపగలిగారు.ఒకరిద్దరునేతలకు మినహాయింపు ఉన్నప్పటికీ టీడీపీ ఆవిర్భావం నుంచిఉన్ననేతలందరూ దాదాపుగా కనుమరుగయినట్లే కనిపిస్తుంది. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నసమయంలో నేతల పనితీరునుకూడా బేరీజు వేసుకున్నారు. జిల్లాల్లోనూ ఏ నేత బలంగా ఎదగడానికి ఆయన అంగీకరించడం లేదు. నేత కాదు పార్టీయే ముఖ్యమన్నది లోకేష్ విశ్వసిస్తున్నారు. అందుకే బలమైన నాయకత్వంతో పాటు కొత్త నేతలను రాజకీయాల్లోకి తీసుకు రావడం మంచిదన్నభావనలో ఉన్నట్లు కనిపిస్తుంది. మంత్రి వర్గం కూర్పులోనూ లోకేష్ ముద్ర ఉందంటారు. ఇలా పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా అంతా లోకేష్ తానే అయి నడిపిస్తున్నట్లు పార్టీవర్గాలే అంటున్నాయి. ఇక చంద్రబాబు వద్ద హమారా జమానా అంటూ వెళ్లే నేతలకు మాత్రం ప్రయారిటీ ఉండదన్నది సుస్పష్టంగా తెలుస్తుంది.

## ప్రైవేట్ అంబులెన్స్ దందా...



**కర్నూలు :** ఏపీలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు ఇష్టారాజ్యంగా దందా నడిపిస్తున్నారు. వారికి ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది సహకరిస్తున్నారనే ఆరోణలు ఉన్నాయి. ముఖ్యంగా విజయవాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతి, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లోని పెద్దాసుపత్రుల కేంద్రంగా ఈ దందా నడుస్తోందిరాష్ట్రంలోని వివిధ పెద్ద ఆసుపత్రులకు చికిత్స కోసం ఎక్కువగా పేదలే వస్తుంటారు. ఇలా వచ్చే రోగులు ఎవరైనా మృతి చెందితే.. ఆ మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లు చెప్పిందే ధర అవుతోంది. వారు అడిగినంత ఇవ్వకపోతే మరో వాహనంలో కూడా తరలించకుండా చేస్తున్నారు. కొన్నిచోట్ల అడ్డుకొని గొడవలకు దిగుతున్నారు.మహాప్రస్థానాలకు చెందిన అంబులెన్సులు ఉన్నా.. అవి అందుబాటులో లేవని ఆసుపత్రుల సిబ్బందితోనే చెప్పిస్తున్నారు. బాధితులే ప్రైవేటు అంబులెన్స్‌లను ఆశ్రయించేలా చేస్తున్నారు. లోపాయికారీ ఒప్పందం చేసుకొని సిబ్బంది కూడా కమీషన్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అడిగినంత ఇచ్చుకొని మృతదేహాలను స్వస్థలాలకు తరలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, కర్నూలు, గుంటూరు, తిరుపతి సర్వజనాసుపత్రులకు ఎక్కువగా చికిత్స కోసం వస్తుంటారు. నిత్యం వందల సంఖ్యలో రోగులు చనిపోతుంటారు. ఈ ఆసుపత్రుల్లో ఎవరు చనిపోయినా.. అక్కడ పనిచేసే సిబ్బంది క్షణాల్లో అంబులెన్స్ నిర్వాహకులకు సమాచారం ఇస్తున్నారు. దీంతో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు నేరుగా వార్డులోకి వచ్చి అంబులెన్స్ ధరలు మాట్లాడుకుంటున్నారు.అయితే.. ఆసుపత్రుల్లో మహాప్రస్థానం అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్నాయి. కానీ తక్కువ ఉంటున్నాయి. దీంతో ఆ అంబులెన్స్‌లు బయటకు వెళ్లాయని, ఆరేడు గంటలు వేచి ఉండాలని సిబ్బంది చెబుతున్నారు. ఫలితంగా బాధితులు ప్రైవేటు డ్రైవర్లను ఆశ్రయిస్తున్నారు. అంబులెన్స్ డ్రైవర్లు అడిగినంత ఇచ్చి మృతదేహాలను తరలిస్తున్నారు.కరోనా సమయంలో మొదట్లో ఇలాంటి పరిస్థితులో తలెత్తాయి. దీంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మృతదేహాలు తరలించేందుకు ధరల పట్టికను ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసింది. కొవిడ్ కాలం అవి అమల్లో ఉన్నా.. ఆ తర్వాత మళ్లీ వసూళ్ల దందా స్టార్ట్ అయ్యింది. ప్రస్తుతం జరుగుతున్న దోపిడీపై అధికారులు దృష్టిపెట్టాలని బాధితులు కోరుతున్నారు.

తెలంగాణ సేన

శనివారం, 28 డిసెంబర్, 2024

# వర్చువల్ విధానంలో నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్

-మొదటిపేజీ తరువాయి

14 రోజుల రిమాండ్ ఈరోజుతో పూర్తి కాగా.. వ్యక్తిగతంగా విచారణకు ఆయన హాజరుకావాల్సి ఉంది. ఇదే కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ రోజు నాంపల్లి కోర్టులో అల్లు అర్జున్ హాజరై హైకోర్టు బెయిల్ మంజూరు చేసినట్లు ఆయన తెలపాల్సి ఉంది. సెక్యూరిటీ సమస్య కారణంగా ఆయన వర్చువల్‌లో విధానంలో హాజరవుతారు.. కాగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈనెల 13వ తేదీ (శుక్రవారం) అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్ నటించిన పుష్ప – 2 సినిమా చూసేందుకు వచ్చి అక్కడ జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. సంధ్యా థియేటర్ యజమానితోపాటు మేనేజర్‌ను అరెస్టు చేశారు. సరైన భద్రతా చర్యలు చేపట్టని సెక్యూరిటీ మేనేజర్‌ను కూడా అరెస్టు చేశారు. ముగ్గురిని అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీసులు



రిమాండ్‌కు పంపించారు. ఈ ఘటనపై పోలీసులు సంచలన విషయాలు మీడియా ముందుకు తెచ్చిన విషయం తెలిసిందే. నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం పుష్ప–2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో నిందితుడు, సినీ హీరో అల్లు అర్జున్‌కు తెలంగాణ హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ప్రసాదించింది. ఈ కేసులో ఆయన అరెస్టయి జైలుకు వెళ్లిన కొద్ది గంటల్లోనే బెయిలు లభించింది. అలాగే ఈ ఘటనలో అరెస్టు అయిన ముగ్గురికి బెయిల్ ఇచ్చింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట సంఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హత్య చేసే ఉద్దేశంతో దాడి చేయడం, ఉద్దేశ పూర్వకంగా పదునైన ఆయుధాలతో దాడి చేయడం వంటి సెక్షన్లు ప్రస్తుత కేసుకు వర్తించవని హైకోర్టు పేర్కొంది. నిర్లక్ష్యం వల్ల మరణం జరిగిందనుకున్నా ఆ నేరానికి పడే గరిష్ఠ శిక్ష ఐదేళ్లే కాబట్టి బెయిల్‌కు పిటిషనర్ అల్లు అర్జున్ అర్హుడని పేర్కొంది. ఏడేళ్లలోపు జైలుశిక్ష పడే కేసుల్లో అరెస్ట్ అవసరం లేదు కాబట్టి.. ఇది బెయిలబుల్ కేసేనని జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం పేర్కొంది.

# ఏఐతో చెక్

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్న చిరునామా ప్రకారం ఇంటి నిర్మాణం జరుగుతున్నదా? పునాది నుంచి శ్లాబ్ లేదా రేకుల పైకప్పు వరకు మోడల్ ప్రకారమే ఉన్నదా? ఎంపికైన లబ్ధిదారులకు చెందిన ఇండ్లేనా? ఇలాంటి అంశాలను ధృవీకరించుకోడానికి ఒకవైపు క్షేత్రస్థాయి సిబ్బంది ఇచ్చే వివరాలు, మరోవైపు మొబైల్ ద్వారా తీసుకున్న ఫోటోలను మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయడం, వాటి జియో ఫెన్సింగ్ కో ? ఆర్డినేట్స్ సరిపోతున్నాయా? ఇలా మొత్తం నాలుగు దశల్లో ఏఐ టెక్నాలజీ పరిశీలిస్తుందిఇంటి అవసరాల కోసం జరుగుతున్న నిర్మాణమో కాదో కూడా వివిధ కోణాల్లోంచి సిబ్బంది తీసే ఫోటోల ఆధారంగా సాఫ్ట్‌వేర్ నిర్ధారిస్తుంది. ఈ ఫోటోలను ఎలా తీయాలో నిర్దిష్టమైన అవగాహనను సిబ్బందికి శిక్షణ ద్వారా ఉన్నతాధికారులు అందజేస్తారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరగడం, లబ్ధిదారులకు న్యాయం జరగడం, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడడం, ప్రభుత్వ పథకం పక్కదారి పట్టకుండా చెక్ పెట్టడం, టార్గెట్ ప్రకారం వేగవంతంగా నిర్మాణ ప్రక్రియను పూర్తి చేయడం, ఇలా బహుళ ప్రయోజనాలను ఉద్దేశించి గృహనిర్మాణ శాఖ ఆర్టిఫిషియల్ టెక్నాలజీకి శ్రీకారం చుడుతున్నది.ఇండ్ల నిర్మాణంతో సంబంధం ఉన్న వివిధ విభాగాల అధికారులు ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా ఎప్పటికప్పుడు పనుల పురోగతిని తెలుసుకోడానికి ఏఐ టెక్నాలజీ దోహదపడనున్నది. అవసరమైన అనుమతులు ఇవ్వడం మొదలు లబ్ధిదారులకు వీలైనంత వేగంగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసి ఇవ్వడం ఈ ప్రక్రియలో కీలకమైన భాగం. దరఖాస్తులు వచ్చిన వెంటనే ఆ స్థలాన్ని లేదా పాత ఇంటిని గుర్తించడం, పునాది మొదలు శ్లాబ్ లేదా రేకుల పైకప్పు వరకు, ఇంటి గోడలు, ఇంటి విస్తీర్ణం, ఖాళీ స్థలం, అప్రూవ్ చేసిన డిజైన్, ఇలా అన్నింటినీ ఈ సాఫ్ట్‌వేర్ గుర్తిస్తుంది.ఒక్కో అంశాన్ని గుర్తించడానికి నిర్దిష్టమైన మార్గదర్శకాలను సాఫ్ట్‌వేర్‌లో పొందుపర్చాలని గృహనిర్మాణ శాఖ భావిస్తున్నది. ఇలాంటి వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఫీల్డ్ స్టాఫ్ మొబైల్ యాప్‌లో పొందుపరిచే వివరాల ఆధారంగా సాఫ్ట్‌వేర్‌లో అప్‌డేట్ అవుతాయి. దీంతో ఏ గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయి, లబ్ధిదారుల వివరాలు, ప్రస్తుతం నిర్మాణం ఏ దశలో ఉన్నదో తెలుస్తుంది. వీటికి అనుగుణంగా గృహనిర్మాణ శాఖ ఎంత మొత్తంలో బిల్డర్ (కాంట్రాక్టర్)కు నిధులు విడుదల చేయాలో విధాన నిర్ణయం తీసుకుంటుంది.కేవలం డబ్బుల కోసమే ఇంటి నిర్మాణం చేసినట్లు నమ్మించి గృహావసరాలకు బదులుగా ఇతరాలకు వినియోగించే తప్పుడు విధానాలకు చెక్ పెట్టడానికి వెసులుబాటు లభిస్తుంది. ఒక్కో దశలో ఇంటి నిర్మాణానికి సంబంధించిన ఫోటోలను ఏ కోణం నుంచి ఎలా తీయాలో, సాఫ్ట్‌వేర్‌కు పనికొచ్చేలా మొబైల్ యాప్‌లో ఎలా అప్‌లోడ్ చేయాలో సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వడం ఏఐ టెక్నాలజీ వినియోగంలో ఒక భాగం.



## రేవంత్ ఒంటెద్దు పోకడలా?

-మొదటిపేజీ తరువాయి

మంత్రులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పటికీ అంత సీన్ లేదని, బీఆర్ఎస్ నేతల అవినీతి బండారాన్ని బయటపట్టేందుకు ఇటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని రేవంత్ రెడ్డి నచ్చ చెప్పారని తెలిసింది. కేటీఆర్ గత పదేళ్లుగా తెలంగాణ ప్రజల సొమ్మును ఎలా దోచుకుతిన్నదీ ప్రజలకు తెలయజేయవచ్చన్న కారణంతోనే కేటీఆర్ పై కేసు నమోదు చేశారన్నది కాంగ్రెస్ నేతల నుంచి వినిపిస్తున్నఒపీనియన్. సానుభూతి రాదని, కల్వకుంట్ల కుటుంబంపై జనంలో వ్యతిరేకత పెరుగుతుందని కూడా కాంగ్రెస్ నేతలు నమ్ముతున్నారు. సరే.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం అంటే ఎన్నికలకు ముందు నుంచి ఆరోపణలు చేస్తుందే కాబట్టి, దానిపై జస్టిస్ చేత విచారణ చేయించాలని నిర్ణయించడం వరకూ సబబే. ఎందుకంటే తాము చేసిన ఆరోపణల విషయంలో నిజానిజాలు నిగ్గు తేల్చడానికి కమిషన్ ను ఏర్పాటు చేయడం వరకూ ఒకే. కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం చర్యలు తీసుకున్నా పెద్దగా రాజకీయ ఇబ్బందులుండవు. ఎందుకంటే సుదీర్ఘమైన విచారణ జరిపిన తర్వాత జస్టిస్ పినాకీ ఘోష్ సుదీర్ఘంగా విచరాన జరుపుతున్నారు. అందరినీ పిలిచి వారి అభిప్రాయాలతో పాటు సందేహాలను కూడా తెలుసుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ రాజకీయ ప్రేరేపితం కాదని ప్రజలు నమ్మే వీలుంది. కానీ ఏసీబీ కేసు విషయంలో మాత్రం కొంత ప్రజల్లో అనుమానాలు కలిగే ఆస్కారం ఉంది. మరోవైపు తెలంగాణలో ఎన్టీఆర్ వంద అడుగుల విగ్రహానికి స్థలం ఇస్తామని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ కూడా ఒకింత పార్టీకి ఇబ్బందిగా మారే అవకాశముందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎందుకంటే బీఆర్ఎస్ కు తెలంగాణ సెంటిమెంట్ ను రాజేయడానికి ఇది ఉపయోగపడుతుందని కొందరు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే దీనిపై రాజకీయ రగడ ప్రారంభమయింది. తెలంగాణ జర్నలిస్టులు కొందరు దీనిపై అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ విషయంలోనూ అందరి అభిప్రాయాలను తీసుకుని దీనిపై నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు. ఎన్టీఆర్ ను ఆంధ్రవాదిగా చూడరని, తెలుగు జాతికి కేరాఫ్ గా చూస్తారని రేవంత్ మంత్రులను, నేతలను ఒప్పించి భూమిని కేటాయిస్తే అది ఎంత వరకూ పార్టీకి లాభదాయకం? నష్టం? అన్న చర్చ జరుగుతుంది.

## తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు



-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడగా సీఎం సానుకూలంగా స్పందించారని అన్నారు. టీటీడీ తెలంగాణ భక్తుల మీద ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం మొదలు నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె నేడు శ్రీశైలం భ్రమరాంబసహిత మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... తిరుమలలో తెలంగాణ భక్తుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భక్తుల గురించి ఏపీ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ భక్తులకు టీటీడీ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అప్పుడు దురదృష్టం వల్ల తెలంగాణ శ్రీశైలాన్ని కోల్పోయిందన్నారు. తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తున్నట్లు చెప్పారు. టీటీడీ తెలంగాణలో ధర్మప్రచారానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణలో దేవాలయాలు, కల్యాణ మండపాల నిర్మాణానికి టీటీడీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ దందా

**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల నిరుపేదలకు పెద్ద దిక్కుగా ఉన్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు లేబరటరీల దందా జోరుగా నడుస్తోంది. ఎంజీఎం ఆసుపత్రిలోని ల్యాబ్ సిబ్బంది తో పాటు కొంతమంది పెద్ద డాక్టర్ల సహకారంతో ప్రైవేటు ల్యాబ్ ల నిర్వాహకులు నేరుగా హాస్పిటల్ లోపలున్న వార్డుల్లోకి ఎంటర్ అవుతున్నారు. ఎంజీఎంలో ల్యాబ్ సౌకర్యాలు సరిగా ఉండవని, రిపోర్టులు సరిగా ఇచ్చే పరిస్థితి కూడా ఉందని పేషెంట్లను మాయ మాటలతో బోల్తా కొట్టిస్తున్నారు. అనంతరం వారి నుంచి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని, టెస్టులకు తరలిస్తున్నారు. ఎంజీఎంలో ఉచితంగా చేసే టెస్టులకు కూడా రూ.వెయ్యికి పైగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇదంతా ఎంజీఎం డాక్టర్ల కనుసన్నల్లోనే జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్నేళ్లుగా ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ ల దందా సాగుతుండగా, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రైవేటు సిబ్బందికే వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయిఎంజీఎం ఆసుపత్రిలో అన్ని రకాల టెస్టులు చేసేందుకు ల్యాబ్ సౌకర్యం అందుబాటులో ఉంది. కానీ ఆయా ల్యాబ్ ల్లో అప్పుడప్పుడు కెమికల్స్ కొరత ఏర్పడి వివిధ టెస్టులకు అంతరాయం ఏర్పడుతోంది. అంతేగాకుండా ఎంజీఎంకు వచ్చే రోగుల తాకిడి దృష్ట్యా అప్పటికప్పుడు రిపోర్టులు అందించడంలో కూడా కొంత ఆలస్యం జరుగుతుంటుంది. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది ప్రైవేటు ల్యాబుల నిర్వాహకులు ఎంజీఎంలోకి ఎంటరై దందా మొదలు పెడుతున్నారు.ఎంజీఎం హాస్పిటల్ ముందున్న ల్యాబ్ లకు సంబంధించిన సిబ్బంది అన్ని వార్డుల్లో కలియ తిరిగి, ఎవరికైనా టెస్టులు అవసరమేమో కనుక్కుంటున్నారు. అనంతరం వారిని నెమ్మదిగా మాటల్లో పెట్టి ప్రైవేటు ల్యాబుల్లో టెస్టులు చేయించి, వెంటనే రిపోర్టులు కూడా తెచ్చి ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారు. దీంతో చేసేదేమీ లేక హాస్పిటల్ లో అడ్మిట్ అయిన రోగులు వారికి శాంపిల్స్ ఇచ్చేందుకు ఒప్పుకుంటున్నారు. డాక్టర్లు రాసిన ఏ చిన్న టెస్టు చేసేందుకైనా ప్రైవేటు ల్యాబుల సిబ్బంది రూ.వెయ్యికి పైగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో అంతకుమించి కూడా వసూలు చేస్తారని, అక్కడి డాక్టర్లకు నెలవారీగా మామూళ్లు ఇచ్చి ప్రైవేటు ల్యాబ్ ల నిర్వాహకులు ఈ దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఎంజీఎం ఆస్పత్రిలో ల్యాబ్ సౌకర్యాలు సరిగా ఉండవని, రిపోర్టు సరిగా రాదని ప్రైవేట్ లో చేయించుకోమని పేషెంట్లకు కొంతమంది వైద్యులే ఉచిత సలహాలు ఇస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతోనే పేషెంట్లు ప్రైవేటు ల్యాబ్ ల సిబ్బందికి శాంపిల్స్ ఇస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి గతం నుంచే ఎంజీఎం ఆసుపత్రిలో ప్రైవేటు ల్యాబ్ ల దందా ఇష్టారీతిన సాగుతోంది. ఈ విషయంపై ఎవరైనా ఫిర్యాదులు చేస్తే తప్ప ఎంజీఎం ఉన్నతాధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఉచిత వైద్యం కోసం ఎంజీఎం కు వస్తున్న నిరుపేదలకు ప్రైవేటు ల్యాబ్ల వ్యవహారంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతుండగా.. ఇకనైనా ఆసుపత్రి ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేటు ల్యాబుల దందాకు అడ్డుకట్ట వేయాలని రోగులు, వారి బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఎంజీఎంలో ల్యాబ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు రిపోర్టులు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరి ఎంజీఎం ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటారో.. లేదా ఎప్పటిలాగే ప్రైవేటు ల్యాబ్ నిర్వాహకులకే వత్తాసు పలుకుతారో చూడాలి.

## సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కోర్ర చందు నాయక్ కు ఘన సన్మానం



దేవరకొండ: దేవరకొండ పట్టణంలోని టీటీ డీ ఆవరణలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోర్ర చందు నాయక్ ను బీసీ సంక్షేమ సంఘం నాయకులు శు క్రవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చితపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం మారుమూల ప్రాంతంలో ఉన్నటువంటి ఒక గిరిజన నాయకుడు సేవాలాల్ బంజారా సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం హర్షణీయమన్నారు. పేద ప్రజలకు అన్ని వర్గాలకు సేవ చేస్తూ సంఘానికి సమాజానికి సమాజ శ్రేయస్సుకు తోడ్పడుతూ ఉన్నత శిఖరాలను అది లోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, కూరెళ్ళ కృష్ణ చారి,లావుడి భాష నాయక్,మాకం చంద్రమౌళి, తూటపల్లి శ్రీను, లింగాల ఆంజనేయులు, కొర్ర సుమన్, ఎర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిర్రబోయిన సంతోష్ యాదవ్



కంటోన్మెంట్ ,తెలంగాణ సేన న్యూస్ 27: ప్రముఖ ఆర్థికవేత్త సమర్థవంతమైన రాజకీయ నాయకుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిర్రబోయిన సంతోష్ యాదవ్ అన్నారు. మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందడంతో మారేడుపల్లి రైలు మీ అంబేద్కర్ నగర్ లో ఆయన చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి శుక్రవారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సంతోష్ యాదవ్ మాట్లాడుతూ ...కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగా ఐదేళ్లు. పదేళ్లు ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టి ఎన్నో ఆర్థిక సంస?రణలు అమలు చేశారని దేశాభివృద్ధికి కృషి చేసారని ప్రపంచంలో భారత ఖ్యాతిని ఇనుమడింపజేశారని అన్నారు. మన్మోహన్ సింగ్ అమలు చేసిన ఆర్థిక సంస్కరణ లకు ప్రపంచదేశాలు సైతం ప్రశంసించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యేసు రత్నం, రాజయ్య, నాగేష్ యాదవ్, ఉమా శంకర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## నాడు షాకులు... నేడు శోకాలు

'నేను చార్జీలు పెంచుతా. ఆ చార్జీలను మీరు తగ్గించాలి' ఇదీ... ఆయన వైఖరి. అధికారంలో ఉండగా జగన్ వరుసగా ఐదేళ్లపాటు 'బాదుడే బాదుడు' కార్యక్రమం అమలు చేశారు. 'చార్జీల పెంపు' అనే మాట వాడకుండా... ఇంధన సర్దుబాటు, ట్రూ అప్ చార్జీల పేరుతో బిల్లులు భగభగమనిపించారు. గతంలో విద్యుత్ చార్జీలు పెంచాల్సి వస్తే... ప్రజలకు చెప్పి పెంచేవారు. కానీ... జగన్ వచ్చాక చాపకింద నీరులా, దొంగ దెబ్బలు కొట్టడం మొదలుపెట్టారు. 2019లో అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది నుంచీ ఇదే తీరు. 'విద్యుత్ చార్జీలు పెంచడం లేదు' అంటూ వార్షిక వ్యయ నివేదికలను సమర్పించే సమయంలో ఘనంగా ప్రకటించడం... ఆ తర్వాత ట్రూఅప్, ఇంధన సర్దుబాటు పేరిట భారం వేయడం! ఇదే రివాజు. ఇలా ట్రూఅప్ చార్జీల పేరిట వినియోగదారులపై దొంగ దెబ్బతీయవచ్చన్న ఆలోచన గతంలో ఏ ముఖ్యమంత్రికీ రాలేదు. ట్రూ అప్, ఇంధన సర్దుబాటు ప్రతిపాదనలు పరంపర జగన్ ఐదేళ్ల పాలనలో కొనసాగుతూ వచ్చింది. 2019–20లో డిస్కమ్‌లు రూ.1788.73 కోట్లకు ఈఆర్‌సీకిప్రతిపాదనలు పంపగా.. ఈఆర్‌సీ ఏకంగా రూ.1851.15 కోట్లకు ఆమోదం తెలిపింది. 2021–22లో రూ.3554.58 కోట్ల మేర ఇంధన సర్దుబాటు చార్జీల ప్రతిపాదనలను డిస్కమ్‌లు చేశాయి. రూ.3082.09 కోట్లకు ఈఆర్‌సీ ఆమోదం తెలిపింది.

## మన్మోహన్ మృతి దేశానికి తీరనిలోటు

న్యూఢిల్లీ/అమరావతి, డిసెంబరు27 మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం చాలా బాధాకరమని, ఆయన మృతి దేశానికి తీరని నష్టమని సీఎం చంద్రబాబు అన్నారు. దేశ నిర్మాణంలో మన్మోహన్ కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ఢిల్లీలోని మన్మోహన్ నివాసంలో శుక్రవారం ఆయన భౌతికకాయానికి చంద్రబాబు నివాళులర్పించారు. మన్మోహన్‌సింగ్ సతీమణి గురుచరణ్ కౌర్‌ను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మన్మోహన్‌సింగ్ కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశానికి దశ, దిశను నిర్దేశించారని, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని తెలిపారు. దేశంలో విదేశీమారక ద్రవ్యం లేని పరిస్థితుల్లో మన్మోహన్ ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారని తెలిపారు. భారత దేశం ఈ రోజు ప్రపంచంలోనే గొప్పగా మారుతోందంటే ఆనాడు మన్మోహన్ వేసిన పునాదులే కారణమని పేర్కొన్నారు.

అధ్యాపకుడిగా జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ ప్రధాని స్థాయికి ఎదిగారని కొనియాడారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు బైరెడ్డి శబరి, కేశినేని చిన్ని, సానా సతీశ్ తదితరులు మన్మోహన్‌కు నివాళు ర్పించారు. బాపట్ల ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కూడా మాజీ ప్రధాని భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించారు. కాగా, మాజీ ప్రధాని, దివంగత మన్మోహన్‌సింగ్ భౌతికకాయానికి మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ నివాళులర్పించారు.

## డివైడర్‌ను బైక్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి

**హుజూర్ నగర్ :** హుజూర్ నగర్ రూరల్. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన నెంబరబోయిన దుర్గాప్రసాద్ (26) శీలం ఉపేందర్ (24) లు హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి సమీప బంధువులను పరామర్శిం చడానికి వచ్చారు. తిరిగి వెళుతుండగా గోపాలపురం గ్రామం మసీదు సమీపంలో మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ ని వారి పల్సర్ బైక్ తో బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో వారిద్దరి తలలకి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108 కి సమాచారం అందించి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వారికి చికిత్స అందిస్తుండగా మృతి చెందారు. గ్రామానికి చెందిన యువకులు మృతి చెందటడంతో కీతవారిగూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు శవపరీక్షనిమిత్తం మృత దేహాలను ఏరియాఆసుపత్రి కి తరలించారు.

# స్టార్టప్‌లకు గడ్డుకాలం

## ట్రాక్సన్ రిపోర్ట్ వెల్లడి

బెంగళూరు : భారత్‌లోని స్టార్టప్ సంస్థలు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి, స్టార్టప్‌ల్లో నెలకొన్న వాస్తవ పరిస్థితికి చాలా వ్యత్యాసం కనపడుతోంది. ఒకప్పుడు భారతీయ టెక్ వెంచర్లలో వందల కోట్ల డాలర్లు పెట్టుబడిగా పెట్టడానికి ఆసక్తి చూపిన విదేశీ ఇన్వెస్టర్లు ఇటీవల కాలంలో దానికి భిన్నమైన వైఖరిని అవలంభిస్తున్నారు. దీంతో ఔత్సాహిక వ్యాపారవేత్తలకు నిధుల కొరత వెంటాడుతోంది.

ఈ ఏడాది అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో భారత్ స్టార్టప్‌లలో పెట్టుబడులు భారీగా తగ్గాయని ట్రాక్సన్ (అంతర్జాతీయంగా స్టార్టప్‌లపై అధ్యయన సంస్థ) గురువారం ఓ నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత క్యూ4లో 1.8 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.15,350 కోట్లు) నిధులు సమకూరాయి. గత మూడేళ్లకాలంలో ఇదే అత్యంత తక్కువ కావడం గమనార్హం. సెప్టెంబర్ త్రైమాసికంలోని 3.5 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.29,845 కోట్లు) నిధుల సమీకరణతో పోల్చితే క్యూ4 నిధుల్లో 47.5 శాతం పతనం చోటు చేసుకుంది. 2023 క్యూ4లోని 2.7 బిలియన్ డాలర్ల (రూ.23వేల కోట్లు)తో పోల్చినా 33.3 శాతం క్షీణత నమోదైందని ట్రాక్సన్ తన వార్షిక రిపోర్ట్‌లో వెల్లడించింది. 2021లో మొత్తంగా 37.2 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణ జరగ్గా.. 2022లో 25.4 బిలియన్ డాలర్లు, 2023లో 10.7 బిలియన్లు మాత్రమే స్టార్టప్‌లకు నిధులు చేరాయి. 2024లో స్టార్టప్‌ల తొలిసారి నిధుల సమీకరణలో 40 శాతం తగ్గుదల నమోదైంది. అంటే కొత్త స్టార్టప్‌లు మరింత గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయని స్పష్టమవుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న బలహీనతలు, డిమాండ్‌లో తగ్గుదల స్టార్టప్ నిధులకు ప్రధాన సవాళ్లుగా నిలుస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు.




# బీఎస్ఎన్ఎల్ గుడ్‌న్యూస్..

## ఒక నెల పాటు ఉచిత ఇంటర్నెట్ సదుపాయం!

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ తన ఆఫర్లతో జియో, ఎయిర్‌టెల్, విలకు టెన్షన్ పెంచుతోంది. జియోకు తక్కువ యూజర్ బేస్ ఉండవచ్చు కానీ కంపెనీ ప్రైవేట్ కంపెనీల కంటే చాలా చౌకగా, మెరుగైన ఆఫర్‌లతో ప్లాన్‌లను కలిగి ఉంది. ధరల పెంపు తర్వాత మిలియన్ల మంది వినియోగదారులు జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాల నుంచి బీఎస్ఎన్ఎల్‌కు మారడానికి ఇదే కారణం.. దీంచీ% మరింత డేటా అవసరమయ్యే కోట్లాది మంది వినియోగదారులకు ఉచిత డేటా ఆఫర్‌ను తీసుకొచ్చింది. మీరు కూడా ఏదైనా పని చేస్తే, దాని కోసం మీకు రోజువారీ మొబైల్ డేటా తక్కువగా వస్తుంది. ఇప్పుడు బీఎస్ఎన్ఎల్ ఈ టెన్షన్‌కు స్వస్తి పలికింది. బీఎస్ఎన్ఎల్ కస్టమర్లు 1 నెల పాటు ఉచిత ఇంటర్నెట్‌ని పొందే ప్లాన్‌ను తీసుకువచ్చింది. బీఎస్ఎన్ఎల్ అద్భుతమైన బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. రెండు ప్లాన్‌లలో కంపెనీ వినియోగదారులకు 1 నెల పాటు ఉచిత ఇంటర్నెట్ కనెక్షన్‌ను అందిస్తోంది. రెండు బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్‌ల ధర 500 రూపాయల కంటే తక్కువ. మీరు తక్కువ ఖర్చుతో ఎక్కువ డేటాను పొందవచ్చు. కంపెనీ రెండు ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం. BSNL పండుగ ఆఫర్‌లో ఉచిత డేటాను ఇస్తోంది. కంపెనీ తన ఫైబర్ బేసిక్ నియో, ఫైబర్ బేసిక్ బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్‌లతో ఈ ఆఫర్‌ను అందిస్తోంది. మీరు ఒకేసారి మూడు నెలలపాటు ఏదైనా ప్లాన్ తీసుకున్నప్పుడు మాత్రమే మీరు ఉచిత ఇంటర్నెట్ ప్రయోజనం పొందుతారు. BSNL ఫైబర్ బేసిక్ నియో ప్లాన్ ధర రూ.449 మాత్రమే. ఈ ప్లాన్‌లో మీరు నెలకు 3.3%ుదీ% డేటాను పొందుతారు. అంటే మీరు ఒక నెలలో 3300GB డేటాను ఉపయోగించవచ్చు. ఇది మీకు 30Mbps హై స్పీడ్ కనెక్టివిటీని అందిస్తుంది. ఇది మొబైల్‌లో అందుబాటులో ఉన్న డేటా వేగం కంటే చాలా ఎక్కువ. మీరు మొత్తం 300GB డేటాను వినియోగించుకుంటే, మీరు 4Mbps వేగం పొందుతారు. బీఎస్ఎన్ఎల్ ఫైబర్ బేసిక్ నియో ప్లాన్‌తో మీరు అన్ని నెట్‌వర్క్‌లకు ఉచిత కాలింగ్ కూడా పొందుతారు. మీరు కలిసి 3 నెలల ప్లాన్‌ను కొనుగోలు చేస్తే, మీరు ప్లాన్‌పై రూ. 50 తగ్గింపు కూడా పొందుతారు. బీఎస్ఎన్ఎల్ ఫైబర్ బేసిక్ ప్లాన్ ధర రూ. 499. మీకు మరింత డేటా స్పీడ్ కావాలంటే మీరు దాని కోసం వెళ్ళవచ్చు. ఈ ప్లాన్‌లో కూడా కంపెనీ వినియోగదారులకు 3300GB డేటాను అందిస్తుంది. మీరు 50Mbps వేగం ఉంటుంది. ఫైబర్ బేసిక్ నియో ప్లాన్ వలె, ఇది కూడా డేటా పరిమితిని పూర్తి చేసిన తర్వాత మీకు 4Mbps వేగాన్ని అందిస్తుంది. ఈ ప్లాన్ మీకు లోకల్ మరియు STD కోసం ఉచిత అపరిమిత కాలింగ్‌ను కూడా అందిస్తుంది. ఫైబర్ బేసిక్‌ను ఒకేసారి 3 నెలల పాటు కొనుగోలు చేస్తే, మీకు రూ.100 తగ్గింపు కూడా లభిస్తుంది. మీరు ఈ బీఎస్ఎన్ఎల్ ప్లాన్‌లను పొందాలనుకుంటే ఇది పరిమిత కాల ఆఫర్. మీరు ఈ ప్లాన్‌ని డిసెంబర్ 31లోపు కొనుగోలు చేస్తే, మీకు తగ్గింపుతో ప్లాన్ లభిస్తుంది. మీరు ఒకేసారి 3 నెలల ప్లాన్‌ని కొనుగోలు చేసినప్పుడు మాత్రమే ఉచిత ఇంటర్నెట్ సేవ అందుబాటులో ఉంటుందని గుర్తుంచుకోండి.

# గోల్డ్ లోన్ కంపెనీలు

## బంగారాన్ని ఎందుకు వేలం వేస్తున్నాయి?



ఈ రోజుల్లో బంగారం రుణాలు భారీగా పెరిగిపోతున్నాయి. అంతేకాదు బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్న తర్వాత సకాలంలో చెల్లించని సమయంలో బంగారం వేలం వేసే వారి సంఖ్య కూడా పెరిగిపోతోంది. రిజర్వ్ బ్యాంక్ కఠినంగా వ్యవహరిస్తుండడంతో సకాలంలో రుణం చెల్లించలేని ఖాతాదారుల వద్ద తాకట్టు పెట్టిన బంగారాన్ని కంపెనీలు విక్రయిస్తున్నాయి. ఈ రోజుల్లో సులభంగా రుణాలు లభించాలంటే అది బంగారంపైనే అని చెప్పక తప్పదు. పెద్ద ప్రాసెస్ లేకుండా బంగారంపై రుణాలు సులభంగా లభిస్తాయి. గత కొన్ని త్రైమాసికాల డేటాను పరిశీలిస్తే, బంగారం రుణాలు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇప్పుడు వచ్చిన రిపోర్టులో అప్పు తీసుకున్న తర్వాత తిరిగి చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ఒకానొక వరుసలో బంగారం రుణాలు తీసుకునే వారి సంఖ్య పెరగడంతో పాటు.. తిరిగి చెల్లించని వారి సంఖ్య కూడా పెరుగుతోందని డేటా చెబుతోంది. ఈ కారణంగా గోల్డ్ లోన్ కంపెనీలు తాకట్టు పెట్టిన బంగారాన్ని వేలం వేస్తున్నాయి. మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)తో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో తాకట్టు పెట్టిన బంగారం వేలం ద్వారా వచ్చిన మొత్తం మూడు రెట్లు పెరిగిందట. ఈ ఏడాది జూలైలో బడ్జెట్‌లో బంగారంపై కస్టమ్ డ్యూటీని 6 శాతానికి తగ్గించారు. దీంతో బంగారం ధర పతనమై అప్పు, వడ్డీలకు తాకట్టు పెట్టిన బంగారం విలువ తగ్గిపోయింది. దీంతో గోల్డ్ లోన్ కంపెనీలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అయితే జులై తర్వాత బంగారం ధరలో పెరుగుదల కనిపిస్తోంది. ఇప్పుడు తాకట్టు పెట్టిన బంగారం విలువ కంటే రుణం మొత్తం మించకూడదని కంపెనీలు కోరుతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ కఠినంగా వ్యవహరిస్తుండడంతో సకాలంలో రుణం చెల్లించలేని ఖాతాదారుల వద్ద తాకట్టు పెట్టిన బంగారాన్ని కంపెనీలు విక్రయిస్తున్నాయి. ముత్తూట్ ఫైనాన్స్, మణప్పురం ఫైనాన్స్ వంటి కంపెనీలు పెద్ద మొత్తంలో బంగారాన్ని వేలం వేసాయి. ముత్తూట్ ఫైనాన్స్ జులై-సెప్టెంబర్ మధ్య మాత్రమే రూ.250 కోట్ల విలువైన బంగారాన్ని వేలం వేసింది. ఏప్రిల్-జూన్‌లో ఈ సంఖ్య రూ.69 కోట్లుగా ఉంది. మణప్పురం ఫైనాన్స్ పరిస్థితి కూడా అలాగే ఉంది. ఈ కంపెనీ జూలై-సెప్టెంబర్ మధ్య రూ.360 కోట్ల విలువైన బంగారాన్ని కూడా వేలం వేసింది. ఒక వ్యక్తి గోల్డ్ లోన్ తీసుకున్నప్పుడు రుణాన్ని తిరిగి చెల్లించడానికి అతనికి కాలపరిమితి ఇస్తుంది. సకాలంలో చెల్లించని పక్షంలో, కంపెనీని సంప్రదించనట్లయితే, కంపెనీలు తాకట్టు పెట్టిన బంగారాన్ని వేలం వేస్తాయి. అయితే, వేలానికి ముందు వినియోగదారునికి నోటీసు కూడా అందిస్తుంది. రెండవ త్రైమాసికంలో వేలం ఆదాయం మూడు రెట్లు పెరగడం, సకాలంలో చెల్లించని వినియోగదారుల పట్ల కంపెనీలు ఇప్పుడు కఠినంగా వ్యవహరిస్తున్నాయని చూపిస్తుంది. రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం.. కంపెనీలు బంగారం వేలం ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం చేస్తున్నాయి.

# దేశవ్యాప్తంగా 3200

## కొత్త స్టోర్లను ప్రారంభించిన ఓలా



ఓలా ఎలక్ట్రిక్ ఈ క్రిస్మస్ వేళ తన సామర్థ్యాలను ప్రదర్శిస్తూ భారతీయ ఈవీ మార్కెట్లో మరింత స్థానం సంపాదించుకుంది. విస్తృత వ్యాపారం, వినూత్న ఉత్పత్తులతో భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధించేందుకు కంపెనీ సిద్ధమవుతోంది. క్రిస్మస్ పండుగ సందర్భంగా భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని ఓలా ఎలక్ట్రిక్ మరో సారి సరికొత్త చరిత్ర సృష్టించింది. భారతదేశపు అతిపెద్ద ఈవీ పంపిణీదారు కంపెనీగా అవతరించిన ఓలా, దేశవ్యాప్తంగా 3200 కొత్త స్టోర్లను ప్రారంభించింది. ఈ తాజా ప్రారంభాలతో మొత్తం స్టోర్ల సంఖ్య 4000కి చేరుకుంది. ఈ ఘనతను కంపెనీ సీఈవో భవిష్ అగర్వాల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ (మునుపటి ట్విట్టర్) ద్వారా ప్రపంచానికి తెలియజేశారు. ప్రతి కొత్త షోరూమ్‌తో పాటు, వినియోగదారులకు మెరుగైన అనుభవం కలిగించేందుకు సర్వీస్ సెంటర్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు అగర్వాల్ వెల్లడించారు. "ప్రతి జిల్లా, ప్రతి చిన్న పట్టణంలో మా ఆధిపత్యాన్ని విస్తరించేందుకు సంకల్పబద్ధంగా ముందుకుసాగుతున్నాం.

బడ్జెట్ ఫ్రెండ్లీ ఎలక్ట్రిక్ వాహనాల్లో కంపెనీ లీడర్‌గా కొనసాగుతుంది," అని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో 1 లక్ష మందికి పైగా పాల్గొనడం విశేషం. "ఇప్పుడు ఓలా ప్రతి భారతీయుడికి అందుబాటులో ఉంది," అని భవిష్ అగర్వాల్ పేర్కొన్నారు. కేవలం కొత్త స్టోర్లతోనే కాదు, ఓలా ఈ పండుగ సందర్భాన్ని వినూత్నంగా జరుపుకుంది. వినియోగదారులను ఆకర్షించేందుకు, ఓలా ఎస్1 ప్రో గోల్డ్ ఎడిషన్ పేరుతో ప్రత్యేకమైన బంగారు రంగు ఎలక్ట్రిక్ స్కూటర్‌ను లాంచ్ చేసింది. ఈ స్కూటర్‌ను ఓలా నిర్వహించే ప్రత్యేక పోటీ ద్వారా గెలుచుకోవచ్చని కంపెనీ ప్రకటించింది. గతంలో తన ఎలక్ట్రిక్ స్కూటర్ల కారణంగా విమర్శలు ఎదుర్కొన్న ఓలా, ఇప్పుడు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు విశేష కృషి చేస్తోంది. కొత్త సేవా ప్రణాళికలతో మార్కెట్‌లో తిరిగి విశ్వాసాన్ని నిలబెట్టుకుంటుందని కంపెనీ ఆశాభావం వ్యక్తం చేసింది.

ఈ క్రిస్మస్ శుభతరంగాల నేపథ్యంలో ఓలా ఎలక్ట్రిక్ షేర్లకు పుంజుకొనే అవకాశం లభించింది. మంగళవారం కంపెనీ షేర్లు 1.53% పెరుగుదలతో రూ.94.05 వద్ద ముగిసాయి. గత కొన్ని నెలలుగా వివిధ వివాదాల కారణంగా పడిపోయిన కంపెనీ షేర్లు ప్రస్తుతం కొంత స్థిరత్వం సాధించాయి.

అయితే, 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.157.53తో పోలిస్తే షేర్లు ఇంకా చాలా తక్కువ స్థాయిలోనే ఉన్నాయి. కంపెనీ తన మార్కెట్ విస్తరణ ప్రణాళికలపై పూర్తిస్థాయి దృష్టి పెట్టింది. కొత్త స్కూటర్ల ప్రవేశపెట్టడం, సేవా మద్దతు మెరుగుపరచడం ద్వారా వినియోగదారుల అభిరుచులను గెలుచుకునే దిశగా ముందడుగు వేస్తోంది.

# సర్వర్ డౌన్ - నిలిచిన ఐఆర్‌సీటీసీ సేవలు




IRCTC - రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్ సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది. ఫలితంగా గురువారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి. ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తడంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వడం లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేకపోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఐఆర్‌సీటీసీ స్పందించింది. మెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734999కు ఫోన్ చేయాలని, లేదంటే etickets@irctc.co.in కి మెయిల్ చేయాలని సూచించింది. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ నెలలో ఇది రెండో సారి. రెండు వారాల క్రితం కూడా ఇదే సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా తత్కాల్ బుకింగ్ సమయంలోనే సమస్య తలెత్తింది. తరచూ ఇలాంటి సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

# రూ'పాయే'.. డాలర్ @ 85.27



అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ వరుస పతనం కొనసాగుతోంది. గురువారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 12 పైసలు క్షీణించి 85.27 కనిష్ట స్థాయికి దిగజారి.. భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్టానికి పడిపోవడం గమనార్హం. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 85.23 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 85.28 కనిష్ట స్థాయిని తాకి.. తుదకు 85.27 స్థాయిలో ముగిసింది. డిసెంబర్ నెల చివరి రోజులు కావడంతో ఫారెక్స్ ట్రేడర్లు తమ చెల్లింపుల డిమాండ్‌ను చేరుకోవడానికి డాలర్ల కొనుగోళ్లకు ఎగబడుతున్నారు. ఇప్పటికే డాలర్‌కు పెరిగిన డిమాండ్‌ను మరింత పెంచుతోంది. మరోవైపు దేశ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న అత్యంత బలహీనమైన గణంకాలు, స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, పేలవ ఎగుమతుల తీరు, దిగుమతులు పెరగడం తదితర అంశాలు రూపాయి విలువను బక్కచిక్కేలా చేస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఇప్పటికే వాహన కంపెనీలు ధరలు పెంచడాన్ని ప్రారంభించాయి. ఇదే బాటలో ఎలక్ట్రానిక్స్, చమురు, బంగారం, ఇతర దిగుమతి ఉత్పత్తులు భారం కానున్నాయి.

# ఒరిజినల్ ఫైల్స్ సమర్పించండి



న్యూఢిల్లీ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో జరిగిన రూ.35,000 కోట్ల కుంభకోణానికి సంబంధించిన ఒరిజినల్ ఫైల్స్‌ను సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని, బీహెచ్‌ఈఎల్ సంస్థను సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై స్పందించాల్సిందిగా ఐదు సంవత్సరాల క్రితమే తెలంగాణ ప్రభుత్వం, బీహెచ్‌ఈఎల్, మేఘా ఇంజినీరింగ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ (ఎంఈఐఎల్)లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజరు కుమార్‌తో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ ఈ నెల 18న రాష్ట్ర ప్రభుత్వానికి, బీహెచ్‌ఈఎల్‌కు ఈ మేరకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. 'అంచనాల తయారీకి సంబంధించిన ఒరిజినల్ ఫైల్స్‌ను తెలంగాణ ప్రభుత్వం సమర్పించాలి. ఎంఈఐఎల్‌తో కుదుర్చుకున్న ఉమ్మడి భాగస్వామ్య ఒప్పందానికి సంబంధించిన ఒరిజినల్ ఫైల్స్‌ను బీహెచ్‌ఈఎల్ అందజేయాలి' అని సుప్రీంకోర్టు ఆదేశించింది. బీహెచ్‌ఈఎల్ తయారు చేసి సరఫరా చేసిన పరికరాలు, ప్రాజెక్టుకు సంబంధించి అందుకున్న సొమ్ము వివరాలు కూడా అందజేయాలని ఆ సంస్థకు ఆదేశాలు జారీ చేసింది. ఎత్తిపోతల పథకంలో జరిగిన కుంభకోణంపై వచ్చిన ఆరోపణలను సీబీఐతో విచారణ జరిపించాలంటూ మాజీ ఎమ్మెల్యే నాగం జనార్ధన రెడ్డి దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు గతంలో తోసిపుచ్చింది. దీనిని సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

పిటిషనర్ నాగం జనార్ధన రెడ్డి 2017లో బీజేపీలో ఉన్నారు. ఆ సమయంలో ఆయన హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. బీహెచ్‌ఈఎల్, ఎంఈఐఎల్ సంస్థల ఉమ్మడి భాగస్వామ్యానికి కాంట్రాక్ట్ ఇవ్వడాన్ని ఆయన తన పిటిషన్‌లో సవాలు చేశారు. ఈ కాంట్రాక్ట్ కారణంగా రాష్ట్ర ఖజానాకు రెండు వేల కోట్ల రూపాయలకు పైగా నష్టం వచ్చిందని ఆరోపించారు. ప్రాజెక్టులో ఉపయోగించిన యంత్ర పరికరాల విలువను రూ.5,960 కోట్ల నుండి రూ.8,386 కోట్లకు సవరించారని ఆయన తెలిపారు. నాగం ఆ తర్వాత బీజేపీకి రాజీనామా చేసి అప్పటి అధికార బీఆర్ఎస్‌లో చేరారు. ఇటీవలి కాలంలో ఎంఈఐఎల్ పత్రికల పతాక శీర్షికలకు ఎక్కింది. ఎన్నికల బాండ్ల రూపంలో అత్యధిక మొత్తంలో విరాళాలు అందించిన సంస్థల జాబితాలో మేఘా ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎన్నికల బాండ్ల పేరిట వివిధ రాజకీయ పార్టీలకు వ్యక్తులు, సంస్థలు అందించిన విరాళాల వివరాలను ప్రజలకు బహిర్గతం చేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో వారి పేర్లు బయటికి వచ్చాయి. కాగా నాగం జనార్ధన రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు చివరిసారిగా 2022 ఆగస్ట్ 25న విచారణ జరిపింది. పిటిషన్‌ను అనుమతించవద్దంటూ ప్రతివాదులు రెండు ప్రాథమిక అభ్యంతరాలు లేవనెత్తారు. నాగం న్యాయవాది నేహా రథి 'ది ప్రింట్' పోర్టల్ ప్రతినిధితో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇరు పక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్నదని, అనంతరం ఒరిజినల్ ఫైల్స్‌ను సమర్పించాలని ఆదేశించిందని తెలిపారు.

# శూన్యమైన చర్చలపై ఆసక్తి లేదు



మాస్కో : ఉక్రెయిన్‌తో యుద్ధం, రాబోయే ట్రంప్ ప్రభుత్వం, సిరియాలో సమస్యలు ఇలా పలు అంశాలపై రష్యా వైఖరిని విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ వెల్లడించారు. వార్షిక ఆన్‌లైన్ పత్రికా సమావేశం సందర్భంగా గురువారం ఆయన పలు అంశాలపై మాట్లాడారు. 'కాల్పుల విరమణను ఎక్కడకు వెళ్ళడానికి దారి లేకపోవడంగా పరిగణిస్తారు. శూన్యమైన చర్చల పట్ల రష్యాకు ఆసక్తి లేదు,' అని లావ్‌రోవ్ ఉక్రెయిన్‌పై వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఉక్రెయిన్‌తో కుదిరే ఒప్పందాల్లో తప్పనిసరిగా ఉల్లంఘనలను నిరోధించే యంత్రాంగాలు వుండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ట్రంప్ ప్రభుత్వంతో చర్చలకు రష్యా సిద్ధంగానే వుందన్నారు. ఘర్షణలకు గల మూల కారణాలను అర్ధం చేసుకోవాలని ఆశిస్తున్నామన్నారు. కీవ్ జోక్యం లేకుండా ఉక్రెయిన్‌పై చర్చించేందుకు ఫ్రాన్స్ నుండి అనేక ప్రైవేటు ప్రతిపాదనలు అందాయన్నారు. అయితే కీవ్‌కు ఒక పక్క సైనికపరంగా మద్దతు కొనసాగిస్తూనే మరోవైపు ఫ్రాన్స్ ఇలా వ్యవహరించడం సందేహాలకు తావిచ్చిందన్నారు. రష్యాకు గల ముప్పుల ప్రాతిపదికనే ఉక్రెయిన్‌లో దాడి లక్ష్యాలను ఎంపిక చేసుకుంటామని చెప్పారు. అధికారంలో ఎవరు వున్నా దానితో నిమిత్తం లేకుండా రష్యాను నియంత్రించడానికి అమెరికా ప్రయత్నిస్తూనే వుంటుందని లావ్‌రోవ్ చెప్పారు. ట్రంప్ బృందం నుండి వస్తున్న సంకేతాలను బట్టి వారు చర్చలు జరిపేందుకు ఆసక్తిగా వున్నట్లు కనిపిస్తోందని, కానీ మొదటి చర్య అమెరికా నుండే రావాలని లావ్‌రోవ్ స్పష్టం చేశారు

. ఇయు దేశాలతో పరస్పర లబ్ధితో కూడిన ఒప్పందాలు చేసుకునేందుకు రష్యా కూడా సుముఖంగా వుందన్నారు. సిరియా కొత్త ప్రభుత్వంతో రష్యా సంబంధాలు కొనసాగిస్తుందని చెప్పారు. ఆర్థిక సహకారాన్ని కూడా పునరుద్ధరిస్తుందని చెప్పారు. సిరియాలో ఎన్నికలను నిర్వహించేందుకు మాస్కో సాయమందించడానికి సిద్ధంగా వుందన్నారు. సిరియా విచ్ఛిన్నమవడాన్ని రష్యా తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

# ఉద్యోగార్థులపై విరిగిన లాఠీ

## బీహార్‌లో పోలీసుల దాష్టీకం



పాట్నా : బీహార్‌లో ఉద్యోగార్థులపై లాఠీ విరిగింది. పరీక్షా పత్రం లీకేజిని ప్రశ్నించడమే నేరమన్నట్టు పోలీసులు విరుచుకుపడ్డారు. ప్రశ్నా పత్రం లీకైనందున పరీక్షను రద్దు చేయాలని కోరుతూ ఉద్యోగార్థులు ఆందోళనకు దిగారు. పోలీసుల పైశాచిక లాఠీచార్జిలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఉద్యోగార్థులపై దాడిని లాలూ ప్రసాద్ యాదవ్, రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ తదితరులు తీవ్రంగా ఖండించారు. బీహార్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ 36 జిల్లాల్లోని 912 పరీక్షా కేంద్రాల్లో ఈనెల 13న నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ కంబైన్డ్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ (సిసిఇ)కు దాదాపు 4 లక్షల 80 వేల మంది అభ్యర్థులు హాజరయ్యారు.

సబ్-డివిజనల్ ఆఫీసర్, సీనియర్ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వంటి 2035 గ్రూప్ -1, గ్రూప్-2 పోస్టులకు పరీక్ష నిర్వహించారు.. అయితే ఈ పరీక్షా పత్రం లీకయిందని వార్తలు గుప్పుమనడంతో అభ్యర్థులు ఆందోళనతో వీధుల్లోకి వచ్చారు. 13న జరిగిన పరీక్షను రద్దు చేసి, తిరిగి తాజాగా పరీక్ష నిర్వహించాలని కోరుతూ రెండు వారాల నుంచి గార్దానీ బాగ్‌లోని ధర్నా స్థలిలో ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినా, పభుత్వం నుంచి ఎలాంటి చలనం లేదు. దీంతో బుధవారం పాట్నాలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయానికి వారు మార్చ్ నిర్వహించారు.. విషయం తెలిసి అక్కడకు చేరుకున్న పోలీసులు వారిపై పైశాచిక లాఠీచార్జి చేశారు. ఉద్యోగార్థులపై పోలీసుల దాడిని ఆర్‌జెడి అధ్యక్షులు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. పోలీసుల పాశవిక చర్యను లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు.. దీనికి తాజా ఉదాహరణ బీహార్' అని తెలిపారు. 'తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఎన్‌డిఎ ప్రభుత్వం విద్యార్థులపై లాఠీచార్జీకి పాల్పడుతోంది. ఇది చాలా సిగ్గు చేటు. ఖండించితగ్గనిది. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడాన్ని మేం సహించం. న్యాయం కోసం వారితో కలిసి పోరాడుతాం' అని రాహుల్ తెలిపారు. అలాగే విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ చేస్తున్న వీడియోను కూడా పోస్టు చేశారు.

# ఒక గురువును, మార్గదర్శిని కోల్పోయాను



కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల లోక్ సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మన్మోహన్ మృతితో తాను ఒక గురువును, మార్గదర్శిని కోల్పోయానంటూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో మన్మోహన్ సింగ్ అర్ధాంగికి, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసుకుంటున్నానని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా దేశాన్ని విశేష పరిజ్ఞానం, సమగ్రతతో నడిపించారని కొనియాడారు. ఆయన మృదు స్వభావం, ఆర్థికశాస్త్రంపై ఆయన లోతైన అవగాహన జాతికి స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. కోట్లాది మంది అభిమానులు ఆయనను అత్యంత గర్వంగా గుర్తుంచుకుంటారని తెలిపారు. కాగా, మన్మోహన్ సింగ్ ఆరోగ్య పరిస్థితి విషమం అని తెలియగానే కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ హుటాహుటీన ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. మన్మోహన్ మృతి పట్ల ఆమె తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సీనియర్ నేత మృతితో కాంగ్రెస్ పార్టీలో విషాదం నెలకొంది.

# పోప్ వ్యాఖ్యలకు ఇజ్రాయిల్ ఖండన

వాటికన్ సిటీ: గాజాపై ఇజ్రాయిల్ పాల్పడుతున్న వైమానిక దాడులను అత్యంత క్రూరమైన చర్యగా పోప్ ఫ్రాన్సిస్ విమర్శించిన నేపథ్యంలో వాటికన్ రాయబారికి ఇజ్రాయిల్ విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసింది. గాజాలో వందలు వేల సంఖ్యలో చోటు చేసుకున్న మరణాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ తక్షణమే గాజాలోకాల్పుల విరమణ జరగాలని పోప్ పిలుపిచ్చారు. క్రిస్మస్‌కు ముందు ఇచ్చిన సందేశంలో ఆయన ఈ మేరకు పేర్కొన్నారు. ఇది యుద్ధం కాదు, క్రూరత్వమని వ్యాఖ్యానించారు. ఈ విషయమై మాట్లాడేందుకు వాటికన్ సిటీ రాయబారి ఆర్చిబిషప్ ఆడాల్ఫో టిటో యలనాను విదేశాంగ శాఖ డైరెక్టర్ జనరల్ ఇయాల్ బార్ తాల్ మంగళవారం పిలిపించారు. పోప్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ మేరకు ఇజ్రాయిల్ మీడియా సంస్థలు తెలిపాయి. ఇజ్రాయిల్ ఆర్మీ పాల్పడిన ఊచకోత ఘటనలపై కూలకంషంగా దర్యాప్తు జరగాలని గత నెల్లో పోప్ డిమాండ్ చేశారు. కాగా ఇజ్రాయిల్ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తోంది. పాలస్తీనా తీవ్రవాదులు పాల్పడిన దుశ్చర్యలను పోప్ పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఇజ్రాయల్ దౌత్యవేత్తలు వ్యాఖ్యానించారు.

# కోడిగుడ్లతో బిజెపి సీనియర్ ఎమ్మెల్యేపై దాడి



బెంగళూరు: కర్ణాటక మాజీ మంత్రి, ఆర్ ఆర్ నగర్ ఎమ్మెల్యే మునిరత్న నాయుడిపై కొందరు కోడిగుడ్డతో విసిరారు. అత్యాచారం కేసులో జైలుకు వెళ్లి మునిరత్న బెయిల్ మీద బయటకు వచ్చి రెండు నెలలు అయ్యింది. అయితే అప్పటి నుంచి ఆయనకు ప్రజల్లోకి వచ్చింది ఇదే తొలిసారికాగా.. ఆ టైంలోనే దాడి జరగడం గమనార్హం. లక్ష్మీ నగర్‌లో నిర్వహించిన వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో మునిరత్న పాల్గన్నారు. తిరిగి తన అనుచరులతో వెళ్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఆయనపైకి గుడ్డు విసిరారు. ఆపై మంటతో కాసేపు ఆయన విలవిలలాడిపోయారు. దీంతో పోలీసులు ఆస్పత్రికి తరలించగా.. అక్కడ ఆయనకు రకరకాల వైద్య పరీక్షలు జరిపారు. అర్ధరాత్రి పూట వైద్యులు డిశ్చార్జి చేశారు. మునిరత్న నాయుడు రాజకీయాలతోనే కాదు.. సినిమాలతోనూ పేరు సంపాదించుకున్నారు. ఉపేంద్ర, దర్శన్ లాంటి అగ్ర నటులతో ఆయన చిత్రాలను నిర్మించారు. అయితే ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఆయనపై అనూహ్యమైన ఆరోపణలు వచ్చాయి. సోషల్ వర్కర్‌గా పని చేసే ఓ మహిళ(40) ఫిర్యాదుతో పలు నేరాల కింద కేసు నమోదయ్యింది. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు కింద మూడు రోజులుల్లో ఉండి బయటకు వచ్చారాయన. అయితే బయటకు వచ్చి కొన్నినిమిషాలకే..

# అరేబియాలో మునిగిన నౌక..




ముంబయి : అరేబియా సముద్రంలో కల్లోల వాతావరణ పరిస్థితుల కారణంగా ఓ నౌక మునిగి పోగా.. అందులోని తొమ్మిది మంది సిబ్బందిని కోస్ట్‌గార్డ్ సురక్షితంగా కాపాడింది. పాకిస్థాన్ సహకారంతో రెస్క్యూ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తిచేసినట్లు వెల్లడించింది. గుజరాత్‌లోని ముంద్రా నుంచి యెమెన్‌లోని సొకొత్రా ద్వీపానికి ప్రయాణం చేస్తున్న ఎంఎస్‌వి తాజ్‌ధారే హరామ్ అనే నౌక ఈ ప్రమాదానికి గురయింది. గుజరాత్‌లోని పోరుబందర్‌కు సుమారు 311 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తమను కాపాడాలంటూ అందులోని తొమ్మిది మంది సిబ్బంది అత్యవసర సందేశం పంపారు. రోజువారీ నిఘా కార్యకలాపాల్లో భాగంగా చక్కర్లు కొడుతున్న 'ఐసీజీ డోర్నియర్' దీన్ని గుర్తించి.. సమీపంలో పెట్రోలింగ్‌లో ఉన్న ఐసీజీ నౌక 'శూర్'ను వెంటనే రంగంలోకి దిగింది. సిబ్బందికి వైద్య సాయం అందించామని, వారిని పోరుబందర్‌కు తరలిస్తున్నట్లు తెలిపింది.

# 70గంటలకు పైగా బోరుబావిలోనే చిన్నారి..



జైపూర్: పొలంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బోరుబావిలో పడిపోయిన మూడేళ్ల చిన్నారి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాజస్థాన్‌లోనికోట్‌పుత్లీ-బెహ్రోర్ జిల్లాలో చేతన అనే చిన్నారి ఆడుకుంటూ సోమవారం 700 అడుగుల బోరుబావిలో పడిపోయింది. 150 అడుగుల లోతు వద్ద బాలిక చిక్కుకునట్లు అధికారులు గుర్తించారు. గురువారం రాత్రి వరకూ బాలికను రక్షించడానికి ప్రయత్నిస్తున్నారు. తొలుత కుటుంబ సభ్యులు ఆ పాపను రక్షించేందుకు యత్నించగా.. మరింత కిందకు జారుకుంది. ఈ క్రమంలోనే ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, స్థానిక పోలీసు సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. పైపుతో బోరుబావిలోకి ఆక్సిజన్ పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, బోరుబావి ఇరుకుగా ఉండటంతో చిన్నారికి ఆహారం, నీరు సరఫరా చేయడంలో ఇబ్బంది నెలకొంది. దీంతో సమయం గడుస్తున్న కొద్దీ చిన్నారి పరిస్థితిపై ఆందోళన మరింతగా పెరుగుతోంది. బుధవారం ఉదయం నుంచి బోరుబావికి సమాంతరంగా సొరంగం తవ్వుతున్నారు. తద్వారా బాలిక వద్దకు నిపుణులు చేరుకొనేలా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. బాలిక సురక్షితంగా ప్రాణాలతో బయటపడాలని కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు అందరూ కోరుకుంటున్నారు. బాలిక తల్లి ఆహారం కూడా తీసుకోకుండా రోదిస్తూ ఎదురుచూస్తుండటం అందర్ని కలిచివేస్తోంది.

# ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్ బ్రహ్మపుత్రపై నిర్మాణానికి చైనా ఆమోదం



బీజింగ్ : ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి చైనా ఆమోద ముద్ర వేసింది. టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై 137 బిలియన్ల డాలర్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు భారత సరిహద్దుకు అత్యంత సమీపంలో వుంది. దీంతో పరీవాహక దేశాలైన భారత్, బంగ్లాదేశ్‌ల్లో ఆందోళనలు నెలకొన్నాయి. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో యార్లంగ్ జంగ్బోగా పిలుస్తారు. ఆ నదీ దిగువ ప్రాంతంలో పెద్ద జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి చైనా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు ప్రపంచంలో అతిపెద్ద డ్యామ్‌గా భావించే త్రీ గోర్జెస్ డ్యామ్‌కు ఇది దాదాపు మూడు రెట్లు పెద్దదిగా వుంటుంది. ఏడాదికి 300 బిలియన్ల కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుందని సంబంధిత నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ ప్రాజెక్టుతో టిబెట్‌కు ఏటా 20బిలియన్ల యువాన్ల ఆదాయం లభిస్తుంది. అత్యంత నాణ్యతతో కూడిన అభివృద్ధి పంథాను అనుసరించేందుకు దేశం చేస్తున్న కృషిని మరింత వేగవంతం చేయడంలో ఈ ప్రాజెక్టు సానుకూల పాత్ర పోషిస్తుందని చైనా ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

# సీపీఐ(ఎం) బీహార్ రాష్ట్ర కార్యదర్శిగా లాలన్ చౌదరి

సీపీఐ(ఎం) బీహార్ రాష్ట్ర కార్యదర్శిగా లాలన్ చౌదరి ఎన్నికయ్యారు. పోరాటాలు, ప్రచారం, సంస్థాగతంగా పార్టీ స్వతంత్ర బలాన్ని పెంచుకోవా లనే తీర్మానంతో సీపీఐ(ఎం) బీహార్ రాష్ట్ర మహాసభ ముగిసింది. వామపక్ష, లౌకిక శక్తుల ఐక్యతను బలోపేతం చేయాలని మహాసభ పిలుపు నిచ్చింది. సీతారాం ఏచూరి నగర్‌లో జరిగిన ప్రతినిధుల సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ. విజయ రాఘవన్, అశోక్ ధావలే, కేంద్ర కమిటీ సభ్యులు, ఎంపీ అమ్రారామ్, ఎఆర్ సింధు, అవదేశ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి లాలన్ చౌదరి, ఎమ్మెల్యే అజరుకుమార్, జిల్లా కార్యదర్శి అవినాష్ ఠాకూర్ మాట్లాడారు.



# ఉసిరికాయ రసం తాగితే ఎన్ని లాభాలో

రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఉసిరి రసం తాగటం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా డైజెస్టివ్ సిస్టమ్ మెరుగ్గా పని చేయడం మొదలవుతుంది. అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. దీనిలో ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. కాబట్టి మలబద్ధకం సమస్య నుంచి పూర్తిగా ఉపశమనం కలుగుతుంది. ఆకలి కూడా తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్య తొలగిపోతాయి. ఖాళీ కడుపుతో ఉసిరి రసం తీసుకోవటం వల్ల కలిగే మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఖాళీ కడుపుతో ఉసిరికాయ రసం తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారికి బెస్ట్ రెమిడీ. ఖాళీ కడుపుతో ఉసిరికాయ రసం తీసుకోవటం వల్ల కేలరీలు ఈజీగా బర్న్ అవుతాయి. ఆకలి తగ్గుతుంది. దాంతో మీరు బరువు కూడా తగ్గుతారు. ఖాళీ కడుపుతో ఉసిరికాయ రసం తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారికి బెస్ట్ రెమిడీ. ఖాళీ కడుపుతో ఉసిరికాయ రసం తీసుకోవటం వల్ల కేలరీలు ఈజీగా బర్న్ అవుతాయి. ఆకలి తగ్గుతుంది. దాంతో మీరు బరువు కూడా తగ్గుతారు. ఉసిరికాయ అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన పండు. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు కలిగిన ఉసిరికాయను తీసుకోవడం వల్ల శరీరం, చర్మం, జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. ఉసిరికాయలో విటమిన్ బి, సి, ఐరన్, క్యాల్షియం, ఫైబర్ ఉంటాయి. ఉసిరికాయలోని కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గూస్బెర్రీ జ్యూస్ రెగ్యులర్ వినియోగం ఆరోగ్యకరమైన స్థాయిలో కొలెస్ట్రాల్‌ను నిర్వహించడానికి సహాయపడుతుంది. అదేవిధంగా, గుండె ధమనుల ఆరోగ్యాన్ని పెంచడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఉసిరికాయ సహాయపడుతుంది. ఉసిరికాయలో ఉండే ఐరన్ రక్తంలో హిమోగ్లోబిన్‌ని పెంచి తద్వారా రక్తహీనతను నివారిస్తుంది. విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఉసిరికాయ రసాన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. ఫైబర్ పుష్కలంగా ఉండే గూస్బెర్రీ జ్యూస్, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, కడుపు నొప్పికి చికిత్స చేయడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రోజూ ఉదయాన్నే ఉసిరి రసం తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందుతారు. విటమిన్ సి స్టోర్‌హౌస్ అయిన ఉసిరి రసాన్ని ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

# నిద్ర లేమితో ఇబ్బందిపడుతున్నారా!

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక శ్రమ, సంపూర్ణ ఆహారం, తగినంత నిద్ర తప్పని సరి. అయితే నేటి యుగం బిజీ యుగం.. కాలంతో పాటు పరుగులు తీస్తూ జీవనం సాగించాల్సి వస్తుంది. దీంతో జీవన శైలిలో మార్పులు చోటు చేసుకున్నాయి. తినే ఆహారంలో మార్పులు మాత్రమే కాదు నిద్ర విషయంలో కూడా అనేక సమస్యలు ఎదుర్కోవడం సర్వ సాధారణంగా మారిపోయిది. రాత్రి ప్రశాంతంగా నిద్రపోలేక అల్లాడుతున్నవారి సంఖ్యకు కొదవే లేదు. అయితే నిద్ర లేమి సమస్యతో ఇబ్బంది పడేవారు జీవన శైలిని మార్చుకోవడంతో పాటు సింపుల్ యోగాసనాలు వేయడం ద్వార కూడా సమస్య నుంచి బయట పడవచ్చు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ కాలంతో పోటీ పడుతూ వేగవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఒత్తిడి, ఆందోళన కారణంగా నిద్రలేమి సమస్య సర్వ సాధారణమైంది. చాలా మంది వ్యక్తులు నిద్ర పట్టక రాత్రంతా తిరుగుతూ ఉంటారు. మంచి సుఖ వంతమైన, ప్రశాంతమైన నిద్రను పొందలేరు. మంచి నిద్ర మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాదు మానసిక ప్రశాంతత, శక్తికి కూడా చాలా ముఖ్యం. నిద్ర లేకపోవడం వల్ల దేనిపైనా సరిగ్గా దృష్టి పెట్టలేరు. రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. మానసిక ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. అటువంటి పరిస్థితిలో నిద్ర లేమి నుంచి ఉపశమనం కోసం సహజమైన, సులభమైన పరిష్కారాన్ని కనుగొనడం అవసరం. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ కాలంతో పోటీ పడుతూ వేగవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఒత్తిడి, ఆందోళన కారణంగా నిద్రలేమి సమస్య



సర్వ సాధారణమైంది. చాలా మంది వ్యక్తులు నిద్ర పట్టక రాత్రంతా తిరుగుతూ ఉంటారు. మంచి సుఖ వంతమైన, ప్రశాంతమైన నిద్రను పొందలేరు. మంచి నిద్ర మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాదు మానసిక ప్రశాంతత, శక్తికి కూడా చాలా ముఖ్యం. నిద్ర లేకపోవడం వల్ల దేనిపైనా సరిగ్గా దృష్టి పెట్టలేరు. రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. మానసిక ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. అటువంటి పరిస్థితిలో నిద్ర లేమి నుంచి ఉపశమనం కోసం సహజమైన, సులభమైన పరిష్కారాన్ని కనుగొనడం అవసరం. నిద్ర లేమి సమస్యకు యోగా సులభమైన పరిష్కారం. ఎవరైనా రాత్రి నిద్ర పోలేక ఇబ్బంది పడుతుంటే యోగ సహాయం చేస్తుంది. యోగా శరీరానికి విశ్రాంతిని ఇవ్వడమే కాదు మనస్సును ప్రశాంతంగా ఉంచడంలో, గాడంగా నిద్రపోయెలా సహాయపడుతుంది. ఈ రోజు సుఖవంతమైన, ప్రశాంతమైన నిద్రను పొందడంలో సహాయపడే 5 యోగా ఆసనాల గురించి తెలుసుకుందాం. బాలసానా: దీనినే పిల్లల భంగిమ అని కూడా అంటారు. రాత్రి బాగా నిద్రపోవడానికి బాలాసనం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఆసనం వల్ల మానసిక ప్రశాంతతతోపాటు ఒత్తిడి తగ్గుతుంది. నిద్రపోయే ముందు మోకాళ్లపై కూర్చుని శరీరాన్ని ముందుకు వంచి నుదిటిని నేలపై ఉంచాలి. దీని తరువాత.. మీ చేతులను ముందుకు చాచాలి. దీర్ఘ శ్వాసను తీసుకోవాలి. ఈ ఆసనాన్ని 1-2 నిమిషాలు చేయాలి. ఇలా చేసిన తర్వాత మీకే తేడా కనిపిస్తుంది. విపరీత కరణీ ఆసనం:

ఈ ఆసనం శరీరం నుంచి అలసటను దూరం చేస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీని కోసం మీరు గోడ దగ్గర పడుకోవాలి. కాళ్ళను పైకి నిటారుగా ఉంచాలి. అప్పుడు చేతులను శరీరం పక్కకు చాచి దీర్ఘంగా శ్వాస తీసుకోవాలి. ఇలా 5-10 నిమిషాలు చేయండి. ఈ విపరీత కరణీ ఆసనం నిద్ర లేమి సమస్యను దూరం చేస్తుంది. ప్రశాంతమైన నిద్ర పోయేలా చేస్తుంది. శవాసన: ఈ ఆసనం కూడా నిద్ర పట్టని సమస్యను దూరం చేసి నిద్రను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఈ సాధారణ అసనంతో శరీరం, మనస్సు విశ్రాంతిని పొందుతుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా రిలాక్స్ గా నేల మీద పడుకుని చేతులు, కాళ్ళను వదులుగా చేసి రిలాక్స్ అయ్యి.. తరువాత కళ్ళు మూసుకుని దీర్ఘ శ్వాస తీసుకుంటూ విడవాలి. ఈ ఆసనాన్ని 5-10 నిమిషాలు చేయండి. సుప్త బద్ధకోనాసన: ఈ ఆసనం చేయడం వల్ల శరీరం రిలాక్స్ అవడమే కాదు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. దీని కోసం వెనుకభాగంలో పడుకుని.. కాళ్ళను సీతాకోకచిలుకలా విస్తరించండి. అరచేతులను నేలపై ఉంచండి. లోతైన శ్వాస తీసుకోండి. ఇలా 3-5 నిమిషాలు చేయండి. అనులోమ-విలోమ ప్రాణాయామం: ఇది ఒక రకమైన ప్రాణాయామం. ఇది మనస్సును ప్రశాంతపరుస్తుంది. మంచి నిద్ర పొందడానికి సహాయపడుతుంది. దీన్ని చేయడం చాలా సులభం. దీని కోసం సౌకర్యవంతమైన భంగిమలో కూర్చొని ఒక ముక్కు రంధ్రాన్ని మూసివేసి, మరొక నాసికా రంధ్రం ద్వారా లోపలికి శ్వాస తీసుకోవాలి. ఇలా మార్చి మార్చి శ్వాస తీసుకుంటూ ప్రాణాయామం 5-7 నిమిషాలు చేయాలి. దీని తర్వాత కొన్ని రోజుల్లోనే ఎన్నో విధాలుగా ఆరోగ్య విషయంలో తేడా కనిపిస్తుంది.

# తాటి బెల్లం తింటే లాభమా!

సాధారణంగా శీతా కాలంలో త్వరగా జబ్బుల బారిన పడుతూ ఉంటారు. అలాగే బద్ధకంగా, నీరసంగా, కీళ్ల నొప్పులు, ఒళు నొప్పులు కూడా అవుతూ ఉంటాయి. ఈ సమస్యల బారి నుంచి బయట పడటంలో తాటి బెల్లం హెల్ప్ చేస్తుంది. ఇందులో శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. తాటి బెల్లం గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. దీని గురించి తెలిసే ఉంటుంది. సాధారణ బెల్లం కంటే ఇది కాస్త నలుపు రంగులో ఉంటుంది. రుచి కూడా వేరుగా ఉంటుంది. బెల్లం కంటే ఈ తాళి బెల్లంలోనే ఎక్కువగా పోషకాలు లభిస్తాయి. ఈ చలి కాలంలో తింటే ఆరోగ్యానికి మరింత



మంచిది. తాటి బెల్లాన్ని.. తాటి చెట్ల నుంచి వచ్చే రసంతో దీన్ని తయారు చేస్తారు. శీతా కాలంలో ఎక్కువగా రోగాల బారిన పడుతూ ఉంటారు. జలుబు, దగ్గు, జ్వరం వంటివి ఎటాక్ చేస్తూ ఉంటాయి. తాళి బెల్లం తింటే శరీరంలో ఇమ్యూనిటీ స్థాయిలు పెరిగి.. రోగాలతో పోరాడే శక్తి లభిస్తుంది. శరీరానికి తగిన శక్తిని ఇస్తుంది. డయాబెటీస్ ఉన్నవారు కూడా మితంగా ఈ తాటి బెల్లాన్ని తినవచ్చు. ఈ బెల్లం రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా చేస్తుంది. వెయిట్ లాస్ ఉన్నవారు తిన్నా.. బరువు అదుపులో ఉంటుంది. తాటి బెల్లం తినడం వల్ల కాలేయం కూడా శుభ్ర పడుతుంది. శరీరంలోని వ్యర్థాలు, మలినాలను బయటకు పంపుతుంది. మీరు తినే ఆహారం రుచిని కూడా పెంచుతుంది. జీర్ణ ఆరోగ్యాన్ని పెంచుతుంది. తరచూ తింటే తలనొప్పి, మైగ్రెన్ కూడా అదుపులోకి వస్తుంది. చలి కాలంలో వచ్చే కీళ్ల నొప్పులు తగ్గుతాయి. పీరియడ్స్‌లో వచ్చే నొప్పులు సైతం కంట్రోల్ అవుతాయి. ప్రెగ్నెంట్ లేడీస్ తింటే మరింత ఆరోగ్యంగా ఉండొచ్చు.

# డ్రై ఆప్రికాట్లు తింటే.. బోలెడు లాభాలు !



డ్రై ఆప్రికాట్లు పోషకాలు అధికంగా ఉండే డ్రై ఫ్రూట్. ఇందులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. నోట్లో వేసుకుంటే కరిగిపోయేంత రుచిగా ఉంటాయి డ్రై ఆప్రికాట్లు. వీటిలోని పోషక విలువలు కూడా అంతే మంచివి. ఇది పోషకాల విషయంలో జీడిపప్పు , బాదంపప్పుల కంటే తక్కువేమీ కాదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎండిన ఆప్రికాట్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఎండిన ఆప్రికాట్లు చాలా రుచికరంగా ఉంటాయి. ముఖ్యంగా ఇవి పోషకాలతో నిండి ఉంటాయి. ఈ చిన్న పండ్లు మన ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తాయి. ఐరన్ లోపంతో బాధపడే వారు ఎండిన ఆప్రికాట్ తినడం వల్ల చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆప్రికాట్‌లో విటమిన్ ఎ పుష్కలం. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. ఆప్రికాట్‌లో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. ప్రేగులను శుభ్రం చేస్తుంది.

శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఆప్రికాట్‌లో ఉండే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చక్కటి రుచితో పాటు బోలెడన్ని పోషక విలువలను కలిగి ఉన్న పండు ఆప్రికాట్స్. అందుకే ఇవి ఆరోగ్య పరంగా అనేక ప్రయోజనాలను అందిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గోల్డెన్ ఎల్లో కలర్ లో ఉండే ఈ పండులో విటమిన్ ఏ, బీటా కెరోటిన్, ఇతర కెరొటీనాయిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మాక్యులర్ డిజెనరేషన్, కంటి శుక్లం వంటి వివిధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఆప్రికాట్లు అద్భుతంగా పని చేస్తాయి. ఆప్రికాట్లో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ ఆమ్లాలు, కెరొటీనాయిడ్లు, అస్పోలిఫెనాల్స్ వంటి వివిధ ఫైటోకెమికల్స్ ఉన్నాయి. ఆప్రికాట్లో ఉండే ఫైటోకెమికల్స్ వాటికి మంచి రంగు, రుచి, పోషక విలువలు అందిస్తాయి. వీటిని తాజాగా తినడమే కాదు డ్రై ఫ్రూట్స్ గా కూడా చేసుకుని తింటారు. చెడు కొలెస్ట్రాల్ తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెంచేందుకు దోహదపడుతుంది. ఇందులోని కాల్షియం ఎముకలు బలంగా మారేందుకు సహకరిస్తుంది. ప్రతి రోజూ ఒకటి, రెండు డ్రై ఆప్రికాట్‌లను నానబెట్టి తీసుకోవడం వల ఆరోగ్యానికి మంచిది. ఐరన్ ఉండటం వల్ల ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి.

రక్తహీనత సమస్యల నుంచి బయట పడేస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ప్రేగులను శుభ్రం చేస్తుంది. ఎముకలు ధృడంగా తయారవుతాయి. వృద్ధాప్యచాయలను దరిచేరకుండా చేస్తుంది. చర్మం కాంతివంతంగా తయారవుతుంది. ప్రతి రోజూ ఒకటి, రెండు డ్రై ఆప్రికాట్‌లను నానబెట్టి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మంచిది.

# మీ పాదాలు, చేతులు మాటిమాటికీ చల్లబడుతున్నాయా?



సాధారణంగా వాతావరణం చల్లగా ఉంటే కాళ్లు, చేతులు, పాదాలు చల్లబడటం కామన్. ఇలా ఎప్పుడో ఒకసారి జరుగుతుంది. కానీ కొందరికీ ఎల్లవేళలా ఇలా పాదాలు, చేతులు చల్లగానే ఉంటాయి. ఇది అనారోగ్యానికి సంకేతం. మీలో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తే.. వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు. చల్లని గాలి ఒంటికి తాకితే ఒక్కసారిగా చేతులు, కాళ్ళలో రక్త ప్రసరణ తగ్గిపోతుంది. అనంతరం కాసేపటికే ఒళ్లు మళ్లీ వేడెక్కుతుంది. ఇలా చల్లని వాతావరణంలో శరీర భాగాలు వేడెక్కుతున్నాయి అంటే అది మంచి ఆరోగ్యం అని అర్థం. అంటే శరీరంలో రక్తప్రసరణ సవ్యంగా సాగుతుందని అర్థం. కానీ చేతులు, కాళ్ళు విపరీతంగా చల్లగా ఉండి, మంచులా చల్లగా మారిపోతే శరీరంలో పలు పోషకాల నిర్దిష్ట లోపానికి సంకేతం అని అర్థం. అసలు చేతులు, కాళ్లు ఎందుకు చల్లగా మారతాయో ఇక్కడ తెలుసుకుందాం. చేతులు, కాళ్ళు చల్లగా మారడం వెనుక ఉన్న అతిపెద్ద కారణాలలో ఒకటి వారి రక్త ప్రసరణ సరిగా లేకపోవడం. ఇది రక్త ప్రసరణను తగ్గిస్తుంది. దీని కారణంగా, శరీర ఉష్ణోగ్రత తగ్గడం ప్రారంభమవుతుంది. చల్లటి పాదాలకు మరో ప్రధాన కారణం రక్త ప్రసరణ ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం. దీని వల్ల రక్త ప్రసరణ తగ్గి పాదాలు చల్లగా మారతాయి. అంతేకాకుండా, కాళ్ళు, చేతులు ఎల్లప్పుడూ చల్లగా మారితే కొన్ని రకాల వ్యాధులు దాడి చేస్తాయి. శరీరంలో ఎర్రరక్తకణాలు తగ్గుముఖం పట్టినా పాదాలు చల్లగా మారతాయి. రక్తహీనతతో బాధపడుతున్న రోగి శరీరంలో రక్తం లేకపోవడంతో బాధపడుతున్నాడు. దీని కారణంగా పాదాలు చల్లబడటం ప్రారంభిస్తాయి. అలాగే B12, ఫోలేట్, ఐరన్ లోపం కారణంగా కూడా పాదాలు చల్లగా మారతాయి. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి కారణంగా కూడా పాదాలు చల్లబడతాయి. ఎప్పుడైనా మీ పాదాలు చల్లగా ఉన్నప్పుడు మీ రక్తంలో చక్కెరను తనిఖీ చేసుకోవాలి. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో షుగర్ లెవెల్స్ పెరగడం లేదా తగ్గడం వల్ల వారి పాదాలు చల్లగా మారుతాయి. చల్లని పాదాలు ఉన్నవారికి నరాల సంబంధిత సమస్యలు ఉండవచ్చు. ఒత్తిడి, ఏదైనా ఇతర ప్రమాదాల కారణంగా నరాల సమస్యలు సంభవిస్తాయి.


# స్వీట్ పొటాటో తింటే..

## గుండె ఆరోగ్యానికి ఢోకా ఉండదు

స్వీట్ పొటాటోల్లో ఉన్నన్ని పోషకాలు మరే దుంపల్లో ఉండవంటున్నారు పోషకాహార నిపుణులు. ఇందులో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, మంచి ఫ్యాట్స్, ఫైబర్, విటమిన్ ఏ, సీ, మాంగనీస్, విటమిన్ బీ6, పొటాషియం, కాపర్, నియాసిన్ వంటి పోషకాలెన్నో ఉన్నాయి. నిత్య యవ్వనంగా ఉండేందుకు తోడ్పడే ఈ దుంపల్లో ఎలాంటి పోషకాలు ఉన్నాయంటే. స్వీట్ పొటాటోలో పిండిపదార్థాలతోపాటు చక్కెర కూడా ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు కూడా చిలగడ దుంపలు తినొచ్చు. ఇవి రక్తంలో గ్లూకోజ్ లెవల్స్‌ను పెంచవు. అలాగే ఇవి హార్ట్ బీట్‌ను కంట్రోల్ చేసి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వీటిని తినడం ద్వారా బీపీని అదుపులో ఉంచుకోవచ్చు.స్వీట్ పొటాటోలో కార్బోహైడ్రేట్స్‌తో పాటు ఫైబర్ కూడా ఉంటుంది. దీనివల్ల జీర్ణశాయం ఆరోగ్యంగా ఉంటుంది. ఎసిడిటీ, అల్సర్లు తగ్గుతాయి. ఈ దుంపలు తినడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. వృద్ధాప్య లక్షణాలు దరిచేరకుండా కాపాడతాయి. స్వీట్ పొటాటోలో తినడం ద్వారా మూత్రపిండాల సమస్యలు, ఎముకల సమస్యలు, కండరాల నొప్పులు లాంటివి తగ్గుతాయి. స్వీట్ పొటాటోలోని యాంటీఆక్సిడెంట్లు.. క్యాన్సర్ కణాలతో పోరాడగలవని పరిశోధనల్లో తేలింది. కొన్ని రకాల క్యాన్సర్ కణాలు త్వరగా పెరగకుండా ఇవి నెమ్మదించేలా చేస్తాయి. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. తరచూ తీసుకోవటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. అంతేకాదు..క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు దరిచేరకుండా రక్షిస్తుంది. ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.

మలబద్ధకాన్ని నివారిస్తుంది. చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. స్వీట్ పొటాటో తొక్కతో సహా తినాలి. తియ్యగా ఉండే ఈ దుంపలను ఉడికించుకుని, కాల్చుకుని లేదా వేయించి కూరగా చేసుకుని కూడా తినొచ్చు.






## ముఖేశ్ మామయ్యా సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు


**జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టి ప్రీ వెడ్డింగ్ వీడియో చూశారా..?**

జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో హీరోగా సూపర్ బ్రేక్ అందుకోవడమే కాకుండా.. తన ఫ్యాన్ బేస్‌ను అమాంతం పెంచేసుకున్నాడు నవీన్ పొలిశెట్టి మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్‌పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు . చాలా రోజుల తర్వాత నవీన్ పొలిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రీ వెడ్డింగ్ వీడియో లాంచ్ చేశారు మేకర్స్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని %ఖీశీతీబఅవ ఖీశీబతీ జఱఅవమ్ఱం% కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

## ఓటీటీలోకి రాబోతున్న ‘కేసీఆర్’ మూవీ

జబర్దస్త్ రాకింగ్ రాకేశ్ కథానాయకుడిగా నటిస్తూ, నిర్మించిన తాజా చిత్రం కేశవ చంద్ర రమావత్ (కేసీఆర్). ఈ సినిమాకు ‘గరుడ వేగ’ అంజి దర్శకత్వం వహించగా.. అనన్య కృష్ణన్, లోహిత్, మైమ్ మధు, తనికెళ్ల భరణి, తాగుబోతు రమేష్, ధనరాజ్, జోర్దార్ సుజాత తదితరులు కీలక పాత్రల్లో నటించారు. నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఆహాలో ఈ సినిమా డిసెంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని రంగబాయి తండాకు చెందిన యువకుడే కేశవచంద్ర రమావత్ (కేసీఆర్). చిన్నతనంలో తెలంగాణ ఉద్యమం నడుస్తున్న సందర్భంలో కేసీఆర్ ప్రసంగాలు విని ఆయనపై అభిమానం పెంచుకుంటాడు. తండాలో అందరూ అతన్ని చోటా కేసీఆర్ అని పిలుస్తుంటారు. పేద గిరిజన కుటుంబం కావడం వల్ల కుటుంబాన్ని తానే వృద్ధిలోకి తీసుకురావాలని తపిస్తుంటాడు. అదే ఊరిలో ఉండే మరదలు మంజు (అనన్య కృష్ణన్) కేశవ చంద్ర రమావత్‌ను ప్రేమిస్తుంటుంది. ఇరు కుటుంబాలు కూడా వారిద్దరికి పెళ్లి చేయాలనే నిర్ణయానికి వస్తారు. అయితే బాగా చదువుకున్న పట్నం అమ్మాయిని పెళ్లాడితే జీవితం బాగుంటుందని, కుటుంబ ఆర్థిక స్థితిగతులు కూడా మెరుగుపడతాయనే స్నేహితుల తప్పుడు మాటల ప్రభావంతో మంజును పెళ్లాడటానికి నిరాకరిస్తాడు కేశవ చంద్ర రమావత్. దీంతో మామ భీమ్లానాయక్ (మైమ్ మధు) ఆగ్రహానికి గురవుతాడు. ఈలోగా తండాలో ఉండే బాగా డబ్బున్న ఆసామి కూతురుతో కేశవ చంద్ర సంబంధం కుదుర్చుకుంటాడు. అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలోనే తాను పెళ్లి చేసుకుంటానని, హైదరాబాద్‌కు వెళ్లి ఆయన్ని కలుసుకొని ఒప్పిస్తాననే లక్ష్యంతో కేశవ చంద్ర రమావత్ హైదరాబాద్‌కు చేరుకుంటాడు. అక్కడ అతనికి ఎలాంటి కష్టాలు ఎదురయ్యాయి? రింగ్ రోడ్డు వల్ల తన ఊరి ఉనికే ప్రశ్నార్థమైన తరుణంలో ఆ సమస్య పరిష్కారానికి కేశవ చంద్ర రమావత్ ఏం చేశాడు? కుటుంబానికి మాటిచ్చిన విధంగానే కేసీఆర్‌ను తన ఊరికి తీసుకురాగలిగాడా? చివరకు కేశవ చంద్ర రమావత్ ఎవరితో కలిసి పెళ్లిపీటలెక్కాడు? అనే అసక్తికరమైన ప్రశ్నలకు సమాధానంగా సినిమా కథ నడుస్తుంది.






## భయ పెట్టించేందుకు వస్తోన్న శబ్ధం..

**ఆదిపినిశెట్టి థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్..!**

తెలుగు, తమిళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న యాక్టర్లలో ఒకరు ఆది పినిశెట్టి ఈ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా శబ్దం వైశాలి ఫేం అరివజగన్ వెంకటాచలం  దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ క్యూరియాసిటీ పెంచేస్తుంది. చాలా రోజుల తర్వాత విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 28న విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. భయం శబ్దం భయపెట్టించేందుకు వస్తోంది.. అంటూ లాంచ్ చేసిన లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీలో అలనాటి అందాల తార లైలా కీలక పాత్రలో నటిస్తుండగా.. సిమ్రన్, లక్ష్మీ మీనన్, రెడిన్ కింగ్ స్లే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 7జీ ఫిలిమ్స్, అల్ఫా ఫ్రేమ్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకి ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నాడు. వైశాలి తర్వాత ఆది పినిశెట్టి, అరివజగన్ వెంకటాచలం కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది.




## రూ.1700 కోట్లు..

**‘బాహుబలి 2’ రికార్డుకి దగ్గరైన ‘పుష్ప 2 ది రూల్’**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. కేవలం బాలీవుడ్‌లోనే రూ.700 కోట్లకు పైగా రాబట్టిన ఈ చిత్రం హిందీలో అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం మరో రికార్డును నమోదు చేసింది. ఈ చిత్రం కేవలం 21 రోజుల్లోనే రూ.1705 కోట్ల వసుళ్లను రాబట్టి రూ.2000 కోట్ల దిశగా దూసుకువెళుతుంది. అయితే ఇదే క్రేజ్ మరికొన్ని రోజులు ఉంటే ప్రభాస్ బాహుబలి 2 మీద ఉన్న అత్యధిక కలెక్షన్ల రికార్డును కూడా ఈ సినిమా చెరిపివేయనున్నట్లు తెలుస్తుంది. బాహుబలి 2 చిత్రం రూ.1800 కోట్ల వసూళ్లను సాధించి రెండో స్థానంలో ఉంది. దీనికంటే ముందు రూ.2300 కోట్లతో దంగల్ ఉంది. అయితే పుష్ప బాహుబలి 2 ని బీట్ చేయాలి అంటే పుష్ప 2 ఇంకో రూ.100 కోట్ల కలెక్షన్స్ రాబట్టాలి. ఇప్పటికే ఈ సినిమా ఆన్‌లైన్‌లో లీక్ అవ్వడంతో మూవీ కలెక్షన్లపై భారీ ఎఫెక్ట్ పడింది. దీంతో ఈ రికార్డును కొడుతుందా లేదా అనేది చూడాలి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332